Reg. No. 757

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్త యగు

జనపాటి పట్టాభిరామశాస్త్రిచే

ప్రకటింపఁబడుచున్నది.

జనపాడు.

సంపుటము 19 — 1927 సం॥ మే నెల. — సంచిక 2

విషయములు.

చందాసంఖ్యయును సంవత్సరమునకు

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0

పోషకులకు రు 10 0 0 చందాదారులకు 3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు, మహబూబునగరంజిల్లా.
౨ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, సూర్యాపేట తాలూకా.
౩ బాకరాజు పరాంకుశరావుదేశాయిగారు. యాడవరం.
౪ రామసింగుగారు-నెల్లుట్లపాపురసంస్థానముల మేనేజరు- నెల్లుట్ల.
౫ శ్రీమద్వేంకటశేషారెడ్డి రామచంద్రారెడ్డి దేశముఖుగార్లు, అల్లాదుర్గసంస్థానము.

పోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు, విశాఖపట్టణంజిల్లా.
౨ ఎనమండ్ర లక్ష్మీనరసింహముగారు మర్చెంటు, బెజవాడ.
౩ రాజా వెంకటాద్రియప్పారావు బహదరుగారు, వుయ్యూరుయెస్టేటు.
౪ రాజామంత్రిప్రగడ వెంకటహనుమంతరావు, రాఘవరావుగార్లు, లింగగిరి.
౫ తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.
౬ శ్రీరామయాంబిక పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము.
౭ లింగాల వెంకట్రెడ్డి దేశముఖుగారు, కుందవరము
౮ చారబుడి ... రెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
౯ టి. లక్ష్మణసింగుగారు, జోనగాం
నెల్లి నరసింహారావుగారు, జోనగాం
౧౦ ...గాచార్యులుగారు, ముక్త్యారు, దేశముఖు, మసీదుపల్లె.
౧౧ టేకులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము.
౧౨ జాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు, కారంచేడు
౧౪ పిశుపాటి వెంకటరాయశర్మగారు, కరవది
౧౫ శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు, తహశీల్దారు, ఇంగోలి.
౧౬ గూడూరి వీరసాంబశివరావు సద్దేశపాండ్యాగారు, మానుకొండూరు
౧౭ కొత్వాలి వెంకటేశ్వరరావుగారు, సంగెం
౧౮ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి దేశముఖుగార్లు-నారాయణపురం

సహాయులు

౧ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.
౨ బుడంపాటి సుబ్బయ్యగారు, మర్చంట్, కాకినాడ
౩ సంగెం రామారావుగారు, కుంటుపల్లి.
౪ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బెజవాడ
౫ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల
౬ రంగావఝ్ఝుల రంగయ్యగారు, నర్సారావుపేట

అభినవసరస్వతి

సంపుటము ౧౯ { జానపాడు ప్రభవ సం॥ వైశాఖమాసము. } సంచిక ౨

వింతసమ్మానము, ఆత్మస్తుతి.

ఆర్యులార !

కడచిన దివి 1-3-27 తేదీన, ఆంధ్రసంవర్ధనీ సంఘసభ్యులు అయ్యలసోమయాజులగణపతిశాస్త్రిగారికి నొకవింతసమ్మానపత్రమొసంగియుండుట మీకెల్లరకు విదితమేకదా? ఇంతకుఁబూర్వమిట్టి సమ్మానపత్రముల నెవరును నిచ్చియుండలేదు. ఎవరికిఁగాని మఱియొకరు సమ్మానపత్ర మిచ్చునపుడు తమచారిత్రముఁ దెల్పుచో నాత్మస్తుతిఁ జేసికొని యుండుటఁ గనివిని యెఱుఁగము. ఆత్మస్తుతి యాత్మహత్యతో సమానమని పెద్దలందురు. విషయ మిట్లుండ మనయాంధ్రసంవర్ధనీ సోదరులు స్వోత్కర్షపూరితులై, లోకమును భ్రమింపఁజేయుసాహసమునకుం బాల్పడుట మిగులవిచారకరము. వీరు, దాము "ఆర్షవైదిక ధర్మదేవతాసమారాధన తత్పరుల" మని గొప్పగాఁ బ్రకటించుకొని యున్నారు. వీరికొండవీఁటిచేఁద్రాడుబోలిన దీర్ఘసమాసపదమున కర్థము లెన్నఁగా గ్రహించి యట్లువ్రాసికొనిరా? వీరందఱు తమగుండియలపైఁ జేయివైచికొని, సత్యముగఁ దా "మార్షవైదిక ధర్మదేవతాసమారాధనతత్పరుల" మని చెప్పఁగలరా? ఈసంఘమున బ్రాహ్మణులు మాత్రమేగాక, తెలుఁగుమాతృభాషఁ గాఁగల నాంధ్రులందఱుం గలరనుట నిర్వివాదాంశముగదా? తదితరులమాట యట్లుంచి మొదట బ్రాహ్మణసభ్యులంగూర్చి విచారింతము. వీరు, దాము "ఆర్షవైదిక ధర్మదేవతాసమారాధనతత్పరుల" మని చెప్పుకొనుచోఁ దానం దెలియవచ్చునదేమి? వీరందఱు వేదాధ్యయనసంపన్నులనియు, ఆహితాగ్నులనియు ముఖ్యముగాఁ దెలియవచ్చునుగదా?

శ్రుతి॥ "యస్తిత్యాజసఖివిదగుంసఖాయంనతస్య వాచ్యపిభాగోఅస్తి"

స్మృతి॥ యోనధీత్యద్విజోవేదాన్ అన్యత్రకురుతేమతిం
సజీవన్నేవ శూద్రత్వమాశుగచ్ఛతిసాన్వయః ॥

ఇందువలన, ధరామరులయందు ముఖ్యముగా నుండవలసిన వేదాధ్యయన పారంగతత్వ యాయజూకత్వములు మనయాంధ్రసంవర్ధనీ బ్రాహ్మణసభ్యులపాలంగలవా? వీరిలో సోమయాజులెందఱు? చయనులెందఱు? "ప్రథమకబళేమక్షికాపాతః" యనురీతి బ్రాహ్మణసభ్యుల సంగతియే యనుమానాస్పదముగా నున్నయది. ఇక నాసమ్మానపత్రమున గోరంతలు కొండంతలుగా వర్ణింపఁబడిన విషయములెంతవఱకు సత్యములో విజ్ఞులేగ్రహింతురు గాక! ఒకవేళ "ఓదనంపచతి" వలె, భావిఫలసూచకముగాఁ దా మీవిశేషణ పదములను వాడియుంటిమని జెప్పవచ్చునెడల దమప్రతిజ్ఞను నిర్వహించి వందనీయులగుదురని నమ్ముచున్నారము (సుఖంచనవినాధర్మాత్తస్మాద్ధర్మపరోభవేత్)

మఱియొక సంగతి, మనసంవర్ధనీసోదరులు వాడిన "ఆర్షవైదిక ధర్మదేవతా సమారాధన తత్పర" శబ్దమునందు "ఆర్ష" అనుదాని ప్రయోజన మేమి? "వైదికధర్మ" అను ప్రయోగముచేతనే అభీష్టార్థసిద్ధి యగుచున్నదిగదా? "ఆర్షవైదికధర్మము" "అనార్షవైదిక ధర్మము" అను నిరుదెఱఁగుల ధర్మములు లోకముననుండునా?

హెచ్చరిక.

మ॥ అరయంబోరుత్రయీయాథార్థములు, వ్యర్థాలాపముల్ పల్కుచుం
దురు సర్వజ్ఞులమంచు నెందు, స్మృతులన్ దూషింపఁగాఁజూతురీ
ధరణింగొందఱు, వారలెవ్వరనినన్ దైతేయులే యిప్డుభూ
సురవంశంబునఁ బుట్టినట్టి ఘనులంచున్ బోల్చుఁడీ సజ్జనుల్॥

మ॥ తగునే యిట్టుల వేదశాస్త్రములకున్ దవ్వైన ధర్మంబులన్
దెగిబల్కన్? విని యూరకుండుదురె, మీదేశంబుకున్ మీకుబూ

తీఁగ నష్టంబదిగల్గకుండునొకో; వారింపంగ లేలెండు మీ
దగు వర్ణాశ్రమ ధర్మపాలనము సార్థక్యంబుగా సజ్జనుల్ ॥

మ॥ చిరకాలార్జితమైన విత్తములు దాఁ జేసాచి యెవ్వాఁడుగ్ర
చ్ఛలదారిద్ర్య మహాంబుధిన్ మునుఁగ వెచ్చం బెట్టఁగాఁజూచు; మీ
చిరకాలార్జిత వేదవిత్త్వమును గాసింబొంద చండాల సం
కరవర్ణస్థుల పాలుసేయుకుఁ దనత్కార్యంబగున్ సద్విజుల్?

సీ॥ వర్ణాశ్రమాచార నిర్ణయంబుల కేమి
మనకాలమందవి పనికిరావు
గుడులలోనికి మాలగుంపులు వచ్చిన
దేవుఁడు గోపింపఁబోవునయ్య
విధవలు స్మరబాధవివశలై యున్నారు
వారికోరిక దీర్ప వాదు లేల
మనకేది హితమని మదికిఁ దోచును దాని
బూని యనుష్ఠింపఁ బాదలుశుభము

గీ॥ లనుచు వేదికలెక్కి సహస్రకంఠు
లగుచుఁ బోయినపోకఁగా ననవరతముఁ
బలుకుచున్నారు ప్రచ్ఛన్నబౌద్ధులనఁగ
మహినిఁగొందఱు మనవారె మహితులార.

గీ॥ కావ్యకంఠు లిపుడు కలికాల మహిమచే
లోకకంటకాఖ్య లోలురనఁగ
వెలయుచున్న పిదవిధమింతనారసి
యుంట మేలుగాదె యుచితగతిని

ఉ॥ దండిగ నెందుఁజూచిన వి • తండవివాదమొనర్చుచున్ మహీ
మండలిఁ గామచారులయి • మాసరివారిక లేరటంచు వేఁ
జండతరాట్టహాస్య బల • సాహస మొప్పఁగ విఱ్ఱవీగు పా
షండకులోద్భవుల్ దెలియఁ • జాలుదురే శ్రుతిశాస్త్ర పద్ధతుల్॥

గర్గభాగవతము.

దీనిని సంస్కృతమున గర్గమహర్షికృతమగు గర్గసంహితయను గ్రంథమునకుఁ దెలుఁగుగా సికిందాబ్రాదు పురవాసులగు బ్రి॥ చివుకుల అప్పయ్యశాస్త్రిగారు రచియించిరి ... ఈగ్రంథమున రాధనుగూర్చి విశేషించి చెప్పఁబడియున్నది. రాధావల్లభమతమని యొకమతముగలదు. ఉత్తరదేశమున షహారన్‌పూరు జిల్లాయందు మధుర దేవవనము బృందావనము మున్నగుస్థలములు రాధావల్లభ మతమునకుఁ బీఠస్థానములు. పూర్వము హరివంశులవారను మహనీయు డీమతమునకు స్థాపనాచార్యుఁడు. ఈయన సన్యసించియు భగవదిచ్ఛానుసారముగా నిరుపురుకన్యకల వివాహంబాడి బృందావనమున దేవాలయము నిర్మించి యందు రాధావల్లభస్వామిని ప్రతిష్ఠజేసి పిదప రాధాసుధానిధి మొదలగు శృంగారకావ్యముల రచించెను- శ్రీవిష్ణువు నెప్పుడు నెడబాయని పరశక్తియే రాధయని యీగర్గభాగవత గోలోకఖండమున పేజి ౬౫ ౬౬ లలో నిట్లుజెప్పఁబడియున్నది.

శా॥ లీలాలోలుఁడవై చెలంగెడుతఱిన్ ♦ లీలావతీనామయై
గోలోకంబున నీమె యీమతిలు, వై ♦ కుంఠాధి నాథుండవై
క్రాలన్ లక్ష్మియనంగ నీజనని వి ♦ భ్రాజిల్లు, రాముండవౌ
కాలంబందున నీమె సీతయగు నో ♦ గ్రావోత్తమోద్ధారకా॥

క॥ హరివిగ జన్మించినతఱి నరవిందాలయగ బుట్టు. యజ్ఞుండనగన్
బరగుతఱి దక్షిణాఖ్యను వఱలును సదయీమె భక్తవత్సలకృష్ణా॥

గీ॥ నరునిగలిసి నారాయణనామకుడవు
గాగ నీసతీమణి శాంతినాఁగ ధాయు
భాతినిన్. నరహరివియై పరగుతఱి ర
మాహ్యదియనంగనొప్పువలాహకాభ॥ ౫౩౯

సీ॥ ఎప్పుడు బ్రహ్మమై యెసఁగద వపుడీమె
పరఁగు దటస్థయౌ ప్రకృతి కృష్ణ
యెప్పుడు కాలమై యెసగుచుందువో యప్పు
డీమె ప్రధానమౌ నిద్ధచరిత
యెపుడు శరీరప్రవృద్ధ విరాట్టువో
యపుడీమె ధారుణి యగును దేవ
యెపుడు చతుర్విధవృద్ధాంతరాత్మవో
యపుడు లక్షణవృత్తులగును తండ్రి
గీ॥ యెపుడు జగదంకురాదిమ హేతువైన
పృథుమహత్తువై యుందువో యీమె యపుడు
సగుణమాయయై రాధనా జన్మమొందు
నందనందన సుందర కుందరదన॥ ప॥ ౧౮౦॥ గ॥ భా॥

ఈ పద్యములలోని విషయంబులను బట్టి చూడగా నీ రాధా వల్లభ మతావలంబులగువారి కీగ్రంథము ముఖ్యముగా నుపాదేయమై యున్నది. ... ...

ఈ గర్గభాగవతము సంస్కృతమున నవఖండమండితమైన పండ్రెండు వేల శ్లోకములుగల యుద్గ్రంథము. దీనిని శాస్త్రిగారు ౪౬౭౩ పద్యములుగా సమగ్రముగ దెలిఁగించిరి.

ఈ యాంధ్ర గ॥ భా॥ కృత్యాదిలో నాంధ్రమహాకవి ప్రార్థనమందు శాస్త్రిగారు నన్నయభట్టును మ్రొక్కుచు నొక పద్యమున "మా వైదిక వంశదీపకు, అనియు ఆంధ్రాది కవీంద్రు అనియు రెండు విశేషణములను నన్నయకు దొడిగిరి. అందునకు గోలకొండ పత్రికా తల్లజము నన్నయార్యుని నియోగియందురను భయమున్నది కాబోలు. అట్లు వాదమొకటి కలదు లే అని యించుక క్రోశించినది, నిజముగా నన్నయభట్టుడు నియోగియైనను వైదికాంధ్రకవులకు వందనీయుడే. ఆ యభిమానము వీరికి లేదు అందులకు దార్కాణము వీరు తిక్కనాదుల నెక్కువగా స్తుతించుటయే ! ఇక నిప్పటి నియోగి జనులకు మాత్రము ఆంధ్రకవు లందఱును నియోగి శాఖవారే కదా ! ఈ నన్నయను గూడ నెట్లో శ్రమపడి యోగణములోఁ

ద్రోతమని పట్టుతో పాతరలాడుచు సాధన ప్రాయముల నగయు నట్లు తోఁచెడి, నన్నయ వైదిక కవియైన ట్లనేకవిమర్శనాఫలముల మనమందిడికొనియే సంశయనిరాసకముగా శాస్త్రిగార ట్లుగ్గడించిరి.

మఱియు ఆంధ్రాదికవీంద్రు, అన్నందులకుగో॥వ॥ నూత్నపరిశోధనా ఫలితములను వీరు (శాస్త్రిగారు) గమనించినట్లు కనుపడదు అనియు నన్నది. కాని నూతనపరిశోధనలు వీరు గమనింపలేదన వీలుపడదు. నేఁటివఱకు నన్నయభట్టారకుం డాంధ్రాదికవి కాఁడనుటకు దొరకిన కారణములయం దసంతృప్తియే యట్లు వ్రాయించినదనవచ్చు. ఇక నీవిషయముల నటుంచి శాస్త్రిగారి ఈగ్రంథకవిత్వమునుగూర్చి శత్రుతయో మిత్రతయో పురస్కరించికొని ఉన్నది యపకర్షించియు లేనిది యుత్కర్షించియు వ్రాయక యకైతవమున యథాస్థితిని యథామతి నించుక పరిశీలించికొందము. ఈ గర్గభాగవతాంధ్రీకరణ మీఁగకు నీఁగనుంచి లిఖించినట్లుగాక రామాయణభారతభాగవతాంధ్రీకరణములంబోలె కొంత యుంచియు కొంత త్రుంచియుఁ గొంత పెంచియు రచింపఁబడినదియే. అయినను పోతనభాగవతము మూలగ్రంథసంఖ్యను జాలవఱకు నతిక్రమించియుండెను. భాస్కరరామాయణాంధ్రభారతములుమాత్రము గర్గభాగవతమువలెనే మూలగ్రంథసంఖ్యకు తక్కువగా నున్నవి. ఈ గర్గభాగవతమునందలి వచనములు సీసములు నితరవృత్తములు అనుష్టుభవృత్తవర్ణ సమములుగ లెక్కించిన పంద్రెండు వేల యానుష్టుభవృత్తములుగ నున్న మూలగ్రంథమును గూడ నతిక్రమించుననియె నాయాశయము, "ఈభాగవతమునందు గొన్నియెడల చేర్పుమార్పులు సమయోచితముగఁ జూర్పఁబడినను మాతృకాభిప్రాయమునకు విరుద్ధంబుగా నుండనేరదు,"అనిగ్రంథకర్తయే ఉపోద్ఘాతమునన క్కాణించియున్నాడు, ఆరీతిగనే గ్రంథమం దంతటను చేర్పుమార్పు లటనట నుండినను సీ॥ గ॥ భా॥ ద్వారకాఖండమున మాత్రము మూలమునలేని చాలవర్ణనాదులను బెంచివ్రాసినట్లగపడుచున్నది. అందును (ద్వా॥ఖం॥) రుక్మిణీకల్యాణకథయందు చేర్పులు మిక్కుటముగాఁ గానంబడియెడి. ఆవర్ణనములకుఁ జాలమట్టుకు పోతనభాగవతములోని వర్ణనములకు బింబప్రతిబింబభావ మగుపించుచున్నది, చూడుడు.

పోతన భాగవతము – జరాసంధ యుద్ధకథ,

సీ॥ అదలించిరొప్పంగ నాలమందలుగావు
గంధగజేంద్రసంఘములుగాని
హఁకరించిపినగ నంభారవంబులుగావు
వాజీంద్ర హేషారవములుగాని
పదహతిఁగూల్పంగ బాతబండ్లివిగావు
నగసమానస్యందనములుగాని
ప్రియములాడంగ నాభీరలోకముగాదు
కాలాభవైరి వర్గంబుగాని

గీ॥ యార్ప వనవహ్నిగాదు బాణాగ్నిగాని
మురియబృందావనముగాదు మొనలుగాని
యమునగాదనటింప ఘోరరాజిగాని
పోరునీకేల గోపాల పోమ్ముపొమ్ము.

పో॥ భా॥ జరా॥ యుద్ధము.

సీ॥ గోపికావల్లకీ ఘోషణంబులుగావు
శింజినీరవములు చెవుడుపరుచు
వల్లవీకరముక్త వారిధారలుగావు
శరవృష్టిధారలు చక్కఁజేయు
ఘోషాంగనాపాంగ కుటిలాహతులుగావు
నిశితాసినిహతులు నిగ్రహించు
నాభీరకామినీహస్తాబ్జములుగావు
ముష్టిఘాతంబులు మురువుడించు

నల్లవ్రేపల్లెగాదు ఘోరావనీశ
మకరసంఘాత సంపూర్ణ మగధరాజ
వాహినీసాగరంబిది వనజనేత్ర
నెఱసినినుదీవికై వడి నేడుముంచు.

గర్గభాగవతము - ద్వారకాఖండము - జరాసంధయుద్ధకథ.

సీ॥ బృందావనముగాదు విహరింపనియ్యది
పూర్ణభయదయుద్ధభూమిగాని
గోబాలకులుగారు కూడియాడగవీరు
ప్రలయకాలసమాన భటులుగాని
మురళిసరళిగాదు ముచ్చటపడసిద్ధి
బహుఘోరరణభేరిఫక్కి గాని
హైమవేత్రంబుగాదాలదోలగసిద్ధి
చాపగదాదండసమితిగాని

గీ॥ మంజులాలాపములుగావు మాటలాడ
నివ్విప్రాణములందియు నెదిరికరకు
నుడులుగాని కావుననీవు దుడుకువిడిచి
బ్రతికిసుఖముల బడయుమో బాలచనుము.

ఈపద్యములకు సంస్కృతభాగవతమునను గర్గసంహితయందును మూలము కానబడదు.

ఇకనీ గ॥ భా॥ ద్వా॥ ఖం॥ రుక్మిణీకల్యాణకథయందు శాస్త్రిగారు మూలమునలేని యెట్టివర్ణనములుగావించిరో పరికింతము. పోతన భాగవతము రుక్మిణీకల్యాణకథ. స్కం (౧౦) పూ॥భా॥పద్య॥1732॥

ఉ॥ చెప్పదుతల్లికిం దలపుఁ • జిక్కు. దిశల్ దరహాసచంద్రికం
గప్పదు. వక్త్రతామరస • గంధసమాగతభృంగసంఘముల్
ద్రొప్పదు. నిద్రగైకొన. దా • రోజపరస్పరసక్తహారముల్
విప్పదు. కృష్ణమార్గగత • వీక్షణపంక్తులు ద్రిప్ప దెప్పుడున్ ॥

పో॥ భా॥ స్కం (౧౦) పూ॥ భా॥ పద్య॥1733

చ॥ తుడువదు కన్నులన్ వెడలు • తోయకణంబులు. కొప్పు జక్కగా
ముడువదు. నెచ్చెలిం గదిసి • ముచ్చటకుం జన. దన్ను మేమియుం
గుడువదు నీరముం గొనదు • కూరిమి గీరము జేరిపద్యమున్
నుడువదు - వల్లకీగుణవి • నోదము సేయదు. డాయదన్యులన్

గర్గ భా॥ రుక్మిణీకల్యాణకథ ॥ ద్వా ॥ ఖం॥ పద్యం (౨౧౦)

ఉ॥ కట్టదు మేల్మిచీర-పాడ • గట్టదు తల్లికి దం(డికిం-దలం
గట్టదు మంచిపూల్-నడుము • గట్టదు మేలిమికాంచిచేఁ జెవిం
బెట్టదు కీరనాదముల • బెట్టదు నోటను బట్టెడన్నముల్
బెట్టదు కస్తురిన్ నొసల • బెట్టదు స్వర్ణవికారభూషలన్.

గ॥ భా ॥ రుక్మిణీ ॥ ద్వా ॥ ఖం ॥ ప ॥ (౨౧౧)

ఉ॥ చూడదు దర్పణంబు-సరి • చూడదు నెచ్చెలురాం(డమోములం
జూడదు పెండ్లివింతలను • జూడదు స్వీయ శరీరసౌఖ్యముల్
బాడదు దివ్యగాత్రమున • బాడదు వల్లకిపూర్వకంబుగా
నాడదు మాటలేవియును • నాహరిపైఁ గలకూర్మిమెట్టిదో.

ఈపద్యములకును పైపోతనపద్యములకును రచనాచమత్కృతిలో భేదముండినను పోలికలు కలయుచున్నవి. ఉభయ భాగవతములయం దీపద్యములకు మూలముగూడ కనుపింపదు. ఇకను సంస్కృత భాగవత సంస్కృత గర్గసంహితల యందు సమానముగనున్న విషయము లంగూర్చి కొండొక (వ్రాయబడుచున్నది. రుక్మిణీకల్యాణకథలో...

శ్లో॥ తస్మే భవాన్ఖలు వృతః పతిరంగజాయా
మాత్మార్పితశ్చ భవతోఽత్ర విభోవిధేహి
మావీరభాగ మభిమర్శతుచైద్యఆరా
ద్గోమాయువన్మృగపతే ర్బలిమంబుజాక్ష ॥ సం॥ భా॥

సంస్కృ॥ గర్గ ॥ సంహిత ॥ ద్వా ॥ అధ్యా ॥ ౪ ॥

శ్లో॥ సర్వంజానాసిసర్వజ్ఞ స్త్వథాపత్న్యేవచోరహః
వీరభాగంతుమాంవిద్ధి త్వంగృహాణమహామతే ॥

శ్లో॥ మాంచైద్యః(పతిగృహ్ణీయాత్ యథాసింహబలింమృగః
కథంత్వాముద్వహేదుర్గే స్థితామితిచ తచ్ఛృణు ॥ ౧౪॥

శ్లో॥ పూర్వేద్యుఃకులదేవ్యాస్తు యాత్రాస్తి మహతీహాశే
ఆగమిష్యామ్యహంయత్ర తత్రమాంత్వంగృహాణభోః ॥౧౫॥

పైశ్లోకములఁ దెనుఁగున నుభయులు ననువదించిరి.

పోతనభాగ ॥ రుక్మిణీ ॥ వి ॥ కథ ॥

ఉ॥ శ్రీయుతమూర్తి యోపురుషసింహమ సింహముపాలిసొమ్ము గో
మాయువుగోరుచందమున మత్తుడు చైద్యుడు నీపదాంబుజ
ధ్యాయినియైనన్ను వడి దాగొనిపోయెదనంచునున్నవా
డాయధమాధముం డెఱుగ డద్భుతమైన భవత్ప్రతాపముల్.

ఉ॥ ఓనరసింహ సింహమున కూర్జితమైనటువంటిసొమ్ము దా
నానయొకింత లేక యొకనక్క దురాశనుగోరినట్లు బల్
హీనగుణుండు చేదిధరణీశ్వరు డీభవదర్థమానముల్
బూనికఁ బెండ్లిజేసికొని పోవదలంచెడి దానశ్రీధరా ॥ ౧౮౨

గీ॥ అంతిపురమందునుంట నీయబలనాకు
జిక్కదని సందియంబును జెందవలదు
దాని కొకయుపాయం బెద దలచియుంటి
నద్దివలికెద శ్రీహరీ యవధరింపు ॥ ౧౮౩

ఉ॥ ఎల్లియునన్ వివాహమహమే గులదేవతయాత్రజేసి రా
జిల్లుచు నూరిబైట నివసించుభవాని కొనర్తు బూజ న
ప్డల్లన నీవువచ్చి మనసారగ నన్ గొనిపొమ్ము వచ్చెదన్
ఫుల్లసరోజలోచన యమోఘపరాక్రమవిక్రమక్రమా ॥ ౧౮౪

...... ఈమొదలగుస్థలములయం దించుమించు మాతృకానుసారము
గనే యుభయులు దెలిగించిరి.

ఈగర్గభాగవతమున కవిత్వము ప్రాచీనకవులధోరణి ననుసరించి నదే. యైనను రసాపకర్షకములగు శ్రుతికటుపదఘటనములు గానిపించెడి. అందు గొన్నిటిఁజూడుఁడు. గోలోకఖండము. పద్యము ౬౬. (క్షోణీణ్ని తాంఘ్ర్యంబుజా) క్షోణీశచూడామణీ, అనినసరసము. గ॥ భా॥ విశ్వ॥ ఖం ౧౦౨॥ దత్త్వాస్మనేత ॥ ఆత్మపాలుఅనిన సులభము.

గ॥ భా॥ విశ్వ॥ ఖం॥ ౧౧౦॥ కం॥ ఆశక్తియు దద్వృది నావేశముతో॥ ఆశక్తి వానియుర మావేశముతో అన్న సుఖదము॥ గ॥ భా॥ ద్వా॥

ఖం॥ అజ్వర్థమై॥ మరియు వాడుకపదములు జాలగలవు. అందుగొన్ని గ॥భా॥ మాహాత్మ్యము ౫౯॥ వేసినసత్రముల్ ప్రపలు వేసిన వాపి తటాకకూపముల్॥ గ॥భా॥ గోలో॥ ఖం॥ ఎన్నడుబోసికొందు జెవి కృష్ణ కథామృతచారు ధార. బలభద్రఖండము ౫౮ అరేశనిగా వారించు టకునై

మఱియు శాస్త్రిగారు శాబ్దికులేయైనను వ్యాకరణ దుష్టములు గ్రంథమున లేకపోలేదు. చూ॥సీ॥ శత్రభి మానంబు సమయింపవలె గాని- ఇట సంధిచెడినది. అయినను నిది ప్రామాదికము. ఏలయన గ॥ భా॥ విశ్వ॥ ఖం॥ ౭౩౫ బహ్వావృత్తుల్ అని ప్రయోగించియు న్నారుగదా. అట్లయినను శత్ర్వభిమానమని దిద్దినచో కాఠిన్యము మాత్రము తప్పనేరదు. ద్వా॥ ఖం॥ ౮౧ మారీచుండు సఖోదితుం డగుచు. టచ్ లేమిచే నిట సంధిభంగము- ద్వా॥ ఖం॥ ౧౮౦॥ క్షేమ కరంబు లౌటవిను జీవితనాధుగ గోరితిక్ హారీ॥ ఇట క్షేమంకర లేక క్షేమకార అని యుండవలయును. అటుగానిచో "అల్పారంభాః క్షేమకరాః" అనుచోట కర్మణః శేషత్వావివక్షాయాం పచాద్యచ్ అన్నట్లు అచ్ ప్రత్యయము జేసియైనను నెట్లో సాధించికొననగు. క్షేమ దమాట నిప్పుడు అని తప్పొప్పుల పట్టికయం దున్నదికాని ఉన్నట్లే సాధ్యమగుచున్నది.........

మాధుర్య॥ ఖం॥ ౨౩౩ నవ్యవయోన్మద అని యున్నది. కాని స్థలాంతరమున గోలో॥ ఖం॥ ౧౯౦ యశోల్లసత్ అని ప్రయోగించి తప్పొప్పులపట్టికయందు యశోలసత్ అని దిద్దబడియుండుటచే నిదియు ప్రామాదికముగా నుండనోపు॥ అర్థికవిషయమున నింకను గొన్నిదోష ము లచ్చటచ్చట కానుపించెడి, గాని విస్తరభీతిచే వానిని వదలి వైచి తిని. ఇక సీవిషయమటుంచి శైలిమచ్చునకై కొన్ని...పద్యముల నీక్రింద బొందుపఱుచుచున్నాడను.

శా॥ తుండాలం బిటుసాచ్చి ఘీంకృతుల దిక్క్షోభంబుగావించి వే
తుండం బెత్తి రథాశ్వమత్తకరులన్ దూలించి జృంభించి దో
ర్దండాఖండుల జెట్టిజెట్టులను బాహాంద్రోల గంసుండు త
చ్ఛుండాదండముబట్టి మట్టె ధరణిన్ శూరాగ్రణుల్ మెచ్చగన్॥

ఉ॥ నేర్చితి భారతీదయ ననేకవిధంబులనుండు రాగముల్
గూర్చితిఁ గ్రొత్తరాగముల గోట్లకొలందిగనున్న వానినిన్
మార్చితిమేలు చాలునను మార్గణముంబొనరించి వీనినిం
దీర్చితి గాయకోత్తముగ దీని వినందగువార లెవ్వరో.

ఈగ్రంథమున నింకను హృదయంగమములగు ధారాశుద్ధిగల పద్యములుగలవు, కాని యిట్టినిరాక్షేపములగు పద్యములెటనేని వెదకి పట్టవలసినవిగనున్నవి. నాబోంట్లకు దోషములు వెదకుట సులభమేకాని కార్యనిర్వహణముమాత్రము దుర్లభమే. శ్లో॥ దృష్టంకిమపి లోకేస్మిన్ ననిర్దోషం ననిర్గుణం॥ అన్నట్లు దోషరహితమైనదియుగుణరహితమైనదియు నీజగంబున నే పదార్థము నుండనేరదు'

ఇంతగ్రంథము నీకాలమున నే ప్రభువుల యాలంబనము లేకయే పలువిధములగు శ్రమలకోర్చి కేవల పారమార్థికచింతతో భగవత్ప్రీతిగ రచియించి లోకమున వెల్లడించి గొప్పగ్రంధకర్తయని కీర్తిపడసిన శ్రీ అప్పయ్యశాస్త్రిగారి మనోదార్ఢ్యము కడుంగడు శ్లాఘాపాత్రమనుట కేమాత్రమును సంశయములేదు. ఇట్టి మహాకార్యమునకు దలపడి లోకోపకారమొనర్చిన శ్రీశాస్త్రిగారిని ఈగ్రంధముద్రణమునకు ద్రవ్యసహాయమొనర్చి యాంధ్రభాషాభిమానులై పుణ్యముగట్టుకొన్న యుదారపురుషులను శ్రీరాధాకృష్ణు లిష్టార్థములనొసంగి రక్షింతురుగాక.

ఈగ్రంధము వెల 3—0—0
చివుకుల అప్పయ్య శాస్త్రిగారు
శికింద్రాబాదు.
అని వ్రాసిన దొరకును.

మాతృభాషాసేవ.

భాష యనఁగా నొకరి భావమును వేఱొకరికిఁ దెలుపు నుపాయము. మనోగతార్థమును వ్యక్తపఱచు నుపాయములు క్రియారూపములును ధ్వనిరూపములునని రెండు విధములు. మనుష్యుల సుఖదుఃఖాదిభావములు కొంతవఱకు వారి ముఖ వర్చస్సునం దాయాభావములవలనఁ బుట్టు వికారములమూలమునఁ దెలియును. ఈ వికారముల ప్రయత్నక్రియారూపములు. హస్తాద్యవయవవిన్యాసరూపకములగు సంజ్ఞలు ప్రయత్న పూర్వకక్రియలు. మూఁగవాళ్ళకును మనభాష నెఱుంగని వారలకును మన యభిప్రాయములు దెలుపవలసి వచ్చినప్పుడు మన మందఱము సంజ్ఞల నుపయోగింతుము. మాటలాడు నప్పుడు కూడ తమ యభిప్రాయములు శ్రోతలకు స్పష్టముగాఁ దెలియుటకై హస్తాద్యభినయములఁ జూపుచుండుట పలువుర కభ్యాసమై యున్నది. సంజ్ఞారూపక భాష కొంతవఱకుపయుక్తముగా నున్నను వాగ్రూపక మగు భాషయంతకంటె ననేకవిధముల శ్రేష్ఠతర మయినది కావున లోకమం దెల్లెడలనదియే వాడుకలో నున్నది. అర్థవంతము లగు ధ్వనులు శబ్దము లనంబడును. శబ్దజాలమునకే భాష యను సంజ్ఞ లోకమందుఁ జెల్లుచున్నది.

శబ్దములకు ధ్వని శరీరమనియు, అర్థము జీవమనియుఁ జెప్ప నొప్పును. ఈ రెండును కల్పితములే, కాని, యెవరి యిష్టము వచ్చినట్లు వారు శబ్దములఁగాని యర్థములఁగాని కల్పింప స్వతంత్రులు గారు. సర్వజన సమ్మతములు కాని శబ్దార్థములు నిరర్థకములు గావున భాష యనిపించుకొనవు. మహాకవు లప్పుడప్పుడు నూతన శబ్దములను నూతనార్థములను గల్పించుటయు, వారియందుండు గౌరవముచే లోక మాకల్పనల నంగీకరించుటయుఁ గలదు. అప్పుడయినను లోకానుమతి యావశ్యకము.

శబ్దోచ్చారణ మాస్యప్రయత్నముల వలనఁ బుట్టును. ఈ రెండును దేశభేదమును బట్టి మాఱుచుండును. ఒక్కదేశమువా రుచ్చరించు కొన్ని కొన్ని ధ్వనుల వేఱొక దేశము వారు సాధారణముగా నుచ్చరింపలేరు. బంగాళీలు గాని, ఓఢ్రులు గాని సంస్కృతము చదువునప్పుడు తెలుఁగువారికిఁ గొన్ని శబ్దముల స్వరూపమే తెలియదు. పాశ్చాత్యుల సంస్కృతోచ్చారణ మంతకంటె నన్యాయము. ఆ ప్రకారమే మన మింగ్లీషు మాట్లాడు నపుడు పెక్కుమాట లింగ్లీషువారి కపశబ్దములుగాఁ దోచును. అరబ్బీభాష లోని కొన్నిహల్లుల మన ముచ్చరింప నేరేము. ఈయుచ్చారణభేదము లాస్యప్రయత్న భేదములవలనఁ గలిగినవి. ఈ భేదములు జాతిని బట్టియు వృత్తిని బట్టియుఁ గొంతవఱకుఁ గలుగును. కాని, జాతివృత్తు లొక్కభాషయందు స్వల్పభేదములనుమాత్రమే పుట్టింపఁ జాలును గాని భాషాభేదములకుఁ గారణములు కానేరవు. సంస్కృతము, పారసీ, అరబ్బీ, గ్రీకు, ల్యాటిను, ఇంగ్లీషు ఇత్యాది మహాభాషాభేదములు దేశభేదములవలననే కలిగిన వని చెప్పవలసియున్నది.

భౌతికవస్తుతత్త్వము కొంతవర కన్నియెడల నొక్కరీతిగనే యున్నను, కొన్ని గుణములు దేశభేదమువలన భిన్నము లగుట సుప్రసిద్ధము. ఈ గుణభేదమువలన తత్తద్దేశములందు నివసించు జనుల శరీరతత్వమునందుఁ గూడ భేదము కలుగుచుండుట యెల్లరకు ననుభవసిద్ధము. ఈ భేదము భాషోత్పత్తికిఁ గారణము లగు నాస్యప్రయత్నములందును గలుగుటచే భాషాభేదము లేర్పడినవి. పరిశీలించి చూడ సాధారణముగా లోకమం దెవరి యుచ్చారణము వారిదే యయినను, స్థూలదృష్టిని చూచినచో నొక్కొక్క దేశమం దుండు జనుల యుచ్చారణము చాలవర కొక్కొక్క రీతిగా నుండును. అనఁగా నన్యోన్యసాహచర్యముచేత నేకదేశమందు నివసించు జనుల పలుకుబడి చాల మట్టు కొక్క విధముగానే యుండును. ఆ జనులు పలుతెగలయి యొకతెగవా రొక దేశమునకును వేఱొక తెగవారు వేఱొక దేశమునకును జని యచ్చటనే నిలిచిపోయి పరస్పరసంబంధము లేకుండిన యెడలఁ గాలక్రమమున వారి భాష మాఱి తెగ కొక్క భాష యేర్పడి యొక తెగవారి భాష మఱియొక తెగవారికర్థము కాకుండున ట్లేర్పడును. ఇట్లు మాఱిన భాషలకు సమానభాగములు కొన్ని యున్నను వికారములఁ బొంది యున్న వగుటచే స్థూలదృష్టికి గోచరములు కాకుండును. తెలుఁగు, అరవము, కన్నడము మొదలగు ద్రావిడ భాషలకును, ఓఢ్రము, బంగాళీ, మహారాష్ట్రము మొదలగు ప్రాకృతభాషలకును, ఇంగ్లీషు, జెర్మను, డచ్చి మొదలగు ట్యూటానికు (Teutonic) భాషలకును, సంస్కృతము, పారశీ, ల్యాటిను మొదలగు నార్యభాషలకును భేదవిప్రకారమె కలిగిన దని యూహించునది. ఇంతియ కాదు. మనము పృథగ్భాషలుగా నెంచుచున్న భాషలలో నొక్కొక్క దానియందు ప్రదేశభేదములచేతను, వృత్తిభేదములచేతను భాషాభేదములు కలుగుచున్నవి. ఇవి యవాంతరభేదములు. భేదము స్వల్ప మగుటచే పృథగ్భాషలుగా గ్రహింపఁబడఁ దగవు.

ఒక్కొక్క దేశమున కొక్కొక్క మహాభాష యేర్పడి యున్నది. ఆ భాష యాదేశస్థులకు స్వభాష యగును. ఆ భాషచేతనే వారి వ్యవహారము నడుచును. అదియే వారి విద్యాసంపాదనకు సాధనము. మాటలు నేర్చినదాదిగా వారు స్వభాషను వ్యవహరింతురు. తల్లిపాలు పిల్ల శరీరపోషణమున కెట్లు సాధనమో స్వభాష జ్ఞానాభివృద్ధి కట్లు సాధనము. కావున నది మాతృభాష యనఁదగును. పరిశీలించినచోఁ గన్నతల్లి కంటె తల్లిభాషయే కొన్ని విధముల హెచ్చని చెప్ప నొప్పును. స్తన్యాపేక్ష శైశవమునందు మాత్రమే యుండును. అన్నప్రాశన మభ్యాస మయినపిదప స్తన్య మక్కఱ లేదు. మాతృభాష సర్వకాలములందుఁ గావలసియున్నది. మఱియు శరీరముకంటె నాత్మ యధికము గావున ఆత్మసంరక్షణమునకు సాధన మగు భాష కేవల శరీరపోషక మగు మాతృస్తన్యముకంటె మేలని చెప్పవలసియున్నది.

ఎల్లరకును ముగ్గురు తల్లులు కల రని చెప్పవచ్చును. తొమ్మిది నెలలు మోచి కని పెంచిన దొకతల్లి. బ్రతికియున్నంతకాల మన్నపానాదు లొసంగి సంరక్షించిన స్వదేశ మొక్క తల్లి. విద్యాబుద్ధు లొసంగి సమస్తలోకవ్యవహార నిర్వాహమునకు మాత్రమే కాక యాత్మసంరక్షణమునకుఁ గూడ సాధన మగు స్వభాష యొక తల్లి, ఈ ముగ్గు

రిలో నాత్మసంరక్షణసాధన మగుటచే మాతృభాషయే యధికము. ఆ భాషను దగు రీతిని సేవించుట మాతృపూజ యొనరించుట. మాతృభాష కనిష్ట మొనర్చినచో తల్లిని కష్టపెట్టి నట్లే, ఆంధ్రుల మగు మనకెల్ల వారికి నాంధ్రభాష మాతృభాష గావున నాభాషను సేవించుచు సర్వవిధముల నాభాషాభివృద్ధికిఁదగు నుపాయముల నన్వేషించుచుండుట మన కవశ్యకర్తవ్యము- మన మట్లుచేయమేని, అన్నవస్త్రము లీయక కన్న తల్లిని చావున కొప్పగింప నెంచిన నీచాత్ముల దుర్గతి పాలగుదుము.

తెలుఁగు లోకమందలి మహాభాషలలోఁ జేరినది కాదనియు, దానినంతఁగాఁ జదువవలసిన పని లేదనియు వాదించువారు కొందఱు గలరు. ఈ వాదము పరిహాసాస్పదమే. కాని, యంతటితోఁ గొట్టివేయక యీవాదమందు సారమేమయినఁ గలదేమో చూతము. తెలుఁగునకు వ్యాప్తియంతగా లేదనియు, సర్వసాధారణముగా తెలుఁగు గ్రంథము లన్నియు సంస్కృతభాషనుండియో పరివర్తనము కాఁబడినవియు నాభాష లోని గ్రంథములననుసరించి రచియింపఁబడినవియుఁ గాని యన్యభాషాగ్రంథ సంబంధములేని గ్రంథము లంతగా లేవనియు, కాఁబట్టి యాంధ్రభాష నభ్యసింపకపోవుట వలన నష్టము లేదనియు వీరల యభిప్రాయము.

ఈ యాక్షేపమునకు రెండుప్రత్యుత్తరములు గలవు. మొదటిది.— తెలుఁగులో గ్రంథజాలము చాలవరకు సంస్కృతభాషా సంబంధమువలనఁ గలిగిన దన్నమాట సత్యమే. ఇట్టి యవస్థయొక్క తెలుఁగునకు మాత్రమే పట్టినది కాదు. భరతఖండమునందలి దేశభాషలు కొంచెమెచ్చుతగ్గుగా నన్నియు సంస్కృతమువలనఁ బోషింపఁబడి వృద్ధికి వచ్చినవే. యూరోపుఖండములోని యాధునికభాషల కన్నిటికి గ్రీకు ల్యాటినుభాషలు మాతృకలు. మొన్నమొన్నటివరకు నాంగ్లేయాదు లాప్రాచీనభాషా గ్రంథములఁ దమ దేశభాషలలోనికిఁ బరివర్తనము చేసికొనియు, వాని ననుసరించి తాము వేఱు గ్రంథముల రచించికొనియు మాతృభాషాభివృద్ధి చేసికొనుచుండి క్రమక్రమముగా నిటీవల స్వతంత్రగ్రంథరచనయందు నిపుణులైరి. నేఁడుగూడ ల్యాటినుభాషాగ్రంథము లాంగ్లేయ విశ్వవిద్యాలయములలో నవశ్యపఠనీయములుగా నున్నవి. మన తెలుఁగునందు స్వతంత్రగ్రంథము లింకను బుట్టియుండలేదు భాషాభిమాను లీలోటును దీర్ప యత్నింపవలయును గాని లోపమున్నది కదా యని స్వభాషను విడిచిపెట్టుట యుక్తము కాదు. తన యిల్లు శిథిలముగా నున్నదని దానినివిడిచిపెట్టి పొరుగింటికిఁబోయి ఆయింటివాని చెప్పు చేతలకుఁ లోబడి తలదాచుకొను వానికంటె కష్టపడి తన యిల్లు బాగుచేసుకొని స్వతంత్రముగా బ్రతుకువాఁ డధికుఁడు కదా! స్వభాషను విడనాడి పరభాష నాశ్రయించి వృద్ధిలోకి వచ్చినవా రెవరు కనపడరు. గంజిపోసి పెంచినను, అంబలిపోసి పెంచినను కన్న తల్లి పెంచునట్లు పరవనిత యెంత భాగ్యవంతురాలయినఁ బెంచనేరదు. భక్ష్యభోజ్యము లెక్కువ పెట్టునేయందము. అవి తల్లిపోసిన గంజివలె ఇంది బలముచేయవు. స్వభాష మూలమున నేర్చికొన్న విద్యవలె నన్యభాషమూలమున నేర్చికొన్నది నెవఱకు రాదు. వచ్చినను కాలవిలంబమునఁ గాని రాదు.

అన్యభాషలు నేర్చుకొనఁగూడ దని నాయభిప్రాయము కాదు. జ్ఞాన మన్నివిధముల సాధింపవలసినదే. ప్రాచీనవిద్యల నభ్యసించుటకు సంస్కృతభాషయు, నవీనవిద్యల నభ్యసించుట కాంగ్లేయభాషయు మిక్కిలి యుపయుక్తములు. వీలు గలిగినంత వఱకు నందఱు నీభాషల నభ్యసింపవలయును. అందులో సంస్కృతము హిందువులు భక్తి విశ్వాసములతో నభ్యసింపఁ దగినది. హిందువుల మతాభిప్రాయములకును, ఆచారవ్యవహారములకును మూలాధారము లాభాషయందే కలవు. అవి యవశ్యపఠనీయములు. మఱియు సంస్కృతాంధ్రభాషల సంబంధము దృఢమయినది. సంస్కృత మాంధ్రమునకు కన్నతల్లి యని కొంద ఱందురు, గాని పెంపుడుతల్లి యని నా యభిప్రాయము. సంస్కృతమే తెలుఁగును చిన్నప్పటినుండి పెంచి పెద్దదానిని చేసినది. ఈ పెంపువలనఁ దెలుగునకుఁ జేటువాటిల్లిన దని సామాన్యు లనుకొన్న ననుకొందురు గాక. అది ప్రాజ్ఞుల మతము కాదు. ఆంధ్రభాష ననేకవిధములఁ బోషించి దానికి "దేశభాషలందుఁ దెలుగు లెస్స" యను ఖ్యాతిని దెచ్చినది సంస్కృతమే. ఒకవేళ సంస్కృతభాషాసాహచర్యము తెలుఁగునకు లాభకారిగా నుండలేదని యనుకొన్నను వానికిఁగల సంబంధ మింత కాలమయిన పిదప నెవ్వరు త్రెంపగలరు ? మేలో కీడో యా సంబంధ మట్లుండవలసినదే. కావున సంస్కృతభాష యాంధ్రులు ముఖ్యముగా నభ్యసింపవలసినదే యగును.

ఆఙ్గ్లేయభాషకూడ సాధ్యమగునంతవఱ కందఱు నభ్యసింపవలసినదే. అది మనకు వ్యవహారక్షమ మగు రాజభాష యగుటయె గాక యీకాలమున లోకమం దెల్లెడలఁ బొడముచున్న నూతనవిద్యలన్నియు దాని మూలమునఁ గరతలామలకములు కాఁగలవు.

కాని, యాంధ్రులందఱు నీసంస్కృతమును గాని, యింగ్లీషును గాని యభ్యసింపఁ గలుగుదు రనుమాట కల్ల. తెలుగున కెంత సంబంధము కలదియైనను సంస్కృతము కష్టసాధ్యము. ఇంగ్లీషు భాషయన్ననో దానితెన్నే వేఱు. కాఁబట్టి తెలుఁగువారందఱు సంస్కృతాంగ్లేయభాషల నభ్యసించి తన్మూలమునఁ బ్రాచీనాధునికవిద్యల నేర్తు రనుమాట కలలోని వార్తయని గ్రహింపవలసియున్నది. తా మభ్యసించిన భాషలయందుండు విశేషార్థముల నాంధ్రజనసామాన్యహితార్థ మాంధ్రభాషచేఁ దెలుపు భార మన్యభాషావేత్తలగు విద్యార్థులపైనున్నది. కనుకనే నన్నయభట్టారకాదిమహాకవి నావికులు సంస్కృతవాఙ్మయరత్నాకరమునుండి వెలలేని మణులఁ దెచ్చి యాంధ్రలోకమం దెల్లెడల వెదజల్లినారు. అట్లు వా రొనర్పకుండిరేని, విద్యావిషయమున నాంధ్రలోక మంతయు నంధకారబంధురముగా నుండవలసియుండును గదా.

ఈ మహాకవుల ఋణము తీర్చుకొనుటకు వారి గ్రంథములఁ జదివి బాగుపడుట తప్ప వేఱొ యుపాయము మనకు లేదు. కొంద ఱా ఋణము దీర్చుటకు యత్నించుట లేదు సరిగదా, ప్రాచీన గ్రంథములలో విలువగలది యొక్కటియుఁ గూడ లేదనుచున్నారు. అప్పు నెగపెట్టి యూరకున్న వానికంటె, ఎగపెట్టి మీఁదుమిక్కిలి నిచ్చినవి పిచ్చరూపాయ లనువాఁడు ఘనుఁడు కదా !

పలువురు మూలగ్రంథములఁ జదివి యర్థము చేసికొనఁగలవారే యనుకొందము. అయినను, ప్రయత్నపూర్వకముగా మాతృభాషను మఱచిపోయిన వారికిఁ దప్ప, యితరుల కే యర్థమయినను స్వభాషలోఁ జెప్పినపుడు రుచించు మనస్సునకుఁ బట్టి

నట్లు, అన్యభాషలోఁ జెప్పినప్పుడు పట్టదు. ఒకానొకప్పుడు సంస్కృతములోఁ బది మాటలతోఁ జెప్పవలసిన యర్థమే తెలుఁగున మూఁడునాలుగు మాటలలో నిముడును. ఒకవేళ సంస్కృతముననే తత్సమమాటలు పట్టుననుకొన్నను, శబ్దార్థవిచారము చేసినఁగాని సంస్కృతమునందలి యర్థము సుబోధము కాదు. తెలుఁగుననో చెప్పవలసినట్లు చెప్పినచో వినినంత మాత్రముననే యర్థమయి యానందమును బుట్టించును తెలుఁగున నే రసమునయినను సమగ్రముగా స్ఫుటపఱచుటకుఁ గావలసినంత యవకాశమున్నది. వీరభయానకాదిరసము లాంధ్రభారతయుద్ధపంచకమునందును, భక్తిరసము పోతన భాగవతమందును, శృంగారము మనుచరిత్ర వసుచరిత్రాదులందును, కరుణారసము భారత స్త్రీపర్వశంకరకవికృత హరిశ్చంద్రోపాఖ్యానాదులయందును వర్ణించిన దానికంటె నితరభాషయం దధికముగా వర్ణించుట కవకాశ మున్నట్లు తోచదు. సంస్కృతమున కన్నఁగూడ తెనుఁగే మిన్నయని కొందఱుభయభాషాకోవిదుల యభిప్రాయము.

జనని సమస్తభాషలకు సంస్కృతభాష ధరాతలంబునన్
ఘనలలితార్థగౌరవవికాసి తెనుంగభిరమ్య మంతకున్
గనుఁగొనఁ జాతిబీజమున కంటెను గోమలపత్రపుష్పశో
భనమృదుపల్లవాభినవబాలరసాలము సొంపు నింపదే. (శ్రీశైలఖండము.)

దేవతల భాషగావునఁ దెనుఁగు కన్న
సంస్కృతమె మిన్న యాయుక్తిసరియె తెలిసె
రసికుఁడగు వాఁడు తనదు జాయ సిగలోనఁ
దులసినే యిడుకొనునో జాజులనె యిడునో. (ఆంధ్రభాషార్ణవము.)

ఇది యట్లుండనిండు. లోకములో నొక్కొక్క జాతి పుష్పముల కనితర సామాన్యమగు నొక్కొక్క సౌరభవిశేష మున్నట్లు, ఒక్కొక్క భాష కొక్కొక్క శక్తివిశేషము కలదు. ఏయర్థమయినను సాధారణముగా స్వభాషలోఁ జెప్పినప్పు డర్థరసానుభవమయినట్లితరభాషలతోఁ జెప్పినప్పుడు కాదు. కావున స్వభాషాగ్రంథము లవశ్యపఠనీయములు.

ఆయా దేశము వారికి
నాయా దేశంబు భాష నమరిన కావ్యం
బాయత పురుషార్థంబులఁ
బాయక సమకూర్చు దేవభాషయుఁ బోలెన్. (అప్పకవి.)

కావ్యముచే మనస్సు కరఁగింపవలెనన్న భాషామర్యాదల వీడక, జాతీయమును దిరస్కరింపక, సంప్రదాయసిద్ధమగు మాతృభాషచేతనే యాకావ్యమును రచింపవలయును.

మాతృభాషాభిమానము వలయుననుటకు వేఱొక హేతువుగలదు. దేశభాషాభిమానము లేనిది దేశాభిమానము కలుగదు. జనులకు దేశాభిమానము లేక దేశాభివృద్ధి యెన్నటికిని గాదు. స్వభాషాభివృద్ధియె స్వదేశౌన్నత్యమునకుఁ బ్రథమ చిహ్నము. స్వభాషను వృద్ధిపొందింపక స్వదేశాభివృద్ధిని గలిగించుకొనఁజాలినవారు లోకచారిత్రమునందుఁ గన్పట్టరు. తమ తల్లిభాషయం దభిమానములేని వారి కాత్మగౌరవ ముండఁజాలదు. ఆత్మగౌరవము లేని వారల నితరులు గౌరవించు టెట్లు? దైన్యప్రదర్శనముచేత

పొట్టపోసికొనవచ్చునేమో కాని గౌరవైక సాధ్యమగు స్వతంత్రజీవనశక్తి కలుగదు. దేశ మభివృద్ధి నొందవలెనన్న దేశాభిమాన మాబాలగోపాలము పుట్టినఁగాని కాదు. విద్య గల్గినఁగాని దేశాభిమానము పుట్టదు. దేశభాష మూలముననఁ గాని జనులకందఱకు విద్య లభింప నేరదు.

దేశాభిమానమునకే కాక, జనుల యన్యోన్యానురాగమునకుఁ గూడ దేశభాషా సేవ ముఖ్యసాధనము. తెలుఁగువార మనుకొనువారికందఱకు ముఖ్యమగు సమాన ధర్మము తెలుఁగుభాషయే. తెలుఁగువారు మదరాసు రాజ్యమునందుఁ గల తెలుఁగు దేశమందుఁ గలరు. ద్రావిడదేశమందుఁ గలరు. కర్నాటదేశమందుఁ గలరు. హైదరాబాదు దేశమందుఁ గలరు. మఱి యితరస్థలములందుఁ గూడఁ గలరు. వీరలలో ననేక వర్ణభేదములు, మత భేదములు, ఆచారభేదములు, వృత్తిభేదములు గలవు. కాని యందఱకును స్వభాష యొక్కటి యగుటంబట్టి వారందఱు నొక్క తల్లిపిల్లలవలె నన్యోన్య ప్రేమపాత్రు లగుచున్నారు. ఇటులనే యన్ని భాషలయందును.

“ మీకు షేక్స్పియరు (Shakespeare) కావలెనా లేక హిందూసామ్రాజ్యము కావలెనా ” యని ఇంగ్లీషు మాతృభాషగాఁ గలవారి నెవ్వరి నడిగినను, “ హిందూ సామ్రాజ్య మున్నను సరే, లేకున్నను సరే, కాని, షేక్స్పియరు మాకుండక తప్పదు. అతనిని విడిచి మే ముండలేము ” అని యందఱును ప్రత్యుత్తర మిత్తురని కార్లైలు (Carlyle) అను నాంగ్లేయవిద్వాంసుఁడు చెప్పియున్నాఁడు. అప్రకారమే నన్నయ తిక్కన పోతన శ్రీనాథాది మహాంధ్రకవులు మీకుఁ గావలయునా అక్కఱ లేదా యని యడిగినచో నక్కఱలే దను వాఁ డాంధ్రుఁ డెవ్వఁడయిననుండునా ? ఉండఁడు. స్వభాషావిషయ మయి యెట్టి వాఁ డయిన నట్టి ద్రోహము తలంపఁ డని నా నమ్మకము.

ఒక్క మాధుర్యమునందు మాత్రమే గాక యన్ని విధముల దేశభాషలలో నాంధ్ర భాష సర్వోత్తమ మయినదను ఖ్యాతి దానికిఁ గలిగింపఁ దలచి \ “ దేశభాషలందుఁ దెలుఁగు లెస్స ” యను శ్రీకృష్ణరాయవాక్యమును దమ యుద్దేశమును సూచించు వాక్యముగ నాంధ్రసాహిత్య పరిషత్తువారు గ్రహించియున్నారు. ఆంధ్రలోక మంతయు నిందుకుఁ దోడ్పడును గాక.

—• మాళవీయ పండిత వివాదము •—

మాళ:— మీ నిర్ణయ మేమి ?

పండి:— అస్పృశ్యత విషయమున తమ ఆలోచన యెట్టిది ?

మాళ:— అస్పృశ్యత శాస్త్రసమ్మతమనియే నే నంగీకరించెదను. కాని, ఆజాతి నుద్ధరించుట మన కావశ్యకమయియున్నది.

పండి:— ఉద్ధారశబ్దమునకు తమ రే మర్థ మూహించితిరి ?

మాళ:— శాస్త్రమర్యాదను పాలించుచు వారికి భగవద్భక్తి మొదలైన ధర్మోపదేశము చేయుచుండుటయే నా తాత్పర్యము.

పండి:— భగవద్భక్తి విషయమున ప్రాణిమాత్రమునకెల్ల నధికారము ఉండనేవున్నది.

అట్లుండగా, యీతత్సంబంధమున తమ కింతటి పట్టుదల యెందులకో ? తెలియ జాల కున్నాము.

మాళ:— హైందవుల - ఒక గొప్ప సముదాయము వేఱైవుండి, అథోగతిపాలు మతాంతరులు కాఁగూడదని నేను కోరుచున్నాను.

పండి:— తమ ఊహానుపట్టి తెలుగుల - కుమ్మరి - మొదలగు జాతులను విడచి - మాల మాదిగ మొదలైన అస్పృశ్యుల సంఖ్య యెంతో ?

మాళ:— అస్పృశ్యుల సంఖ్య కోటిజనముకంటె హెచ్చుండదు.

పండి:— మిక్కిలి అస్పృశ్యుల సంఖ్యను తమరు హైందవులకంటె వేరని అంగీకరించు చున్నారా ?

మాళ:— నా - ఆలోచననుబట్టి వేఱు కాదు. అయినను వారు తమ్మునట్లే అని ఆలో చించుకొనుచున్నారు.

పండి:— వారు తమ్మును తమ మనస్ఫూర్తిగా అట్లంగీకరించుచున్నారా ? లేక సం స్కర్తలు చెప్పుమాటల పడిపోయిరా ?

మాళ:— వారికి సంస్కర్తలు ప్రోత్సహించుచున్నారనుట చాల సమంజసముగా ఉన్నది.

పండి:— అస్పృశ్యులకు ప్రోత్సాహము కలిగించు మహానుభావులు విలోమవివాహా ముల వరకుకూడ అంగీకరించుచున్నారు. ఎట్లో చిత్తగించెదరా ? శ్రీయుత చిత్తరంజనదాసుగారు ఒకానొక బ్రాహ్మణ కన్యకను పెండ్లిచేసుకొన్నారు. శ్రద్ధానందస్వామి తన కుమారునికి బ్రాహ్మణ కన్యను తెచ్చి పెండ్లిచేసి యున్నాఁడు. శ్రీయుత నెహ్రూ మహాశయుఁడు తనకుమార్తెను తురకవాని కిచ్చి పెండ్లిచేసియున్నాఁడుకదా ! తమ రీ సజ్జనులను ధర్మబాహ్యులుగా అంగీకరింతురా లేదా ?

మాళ:— శాస్త్రదృష్టిచే అట్లే చెప్పవలసియున్నది.

పండి:— అయితే యీ అస్పృశ్యులను శుద్ధులనుగా చేయఁజాలుదురా ? తమ రిట్టి వ్యాపారులతోకూడి హిందూమహాసభాద్వారా హిందూధర్మమును రక్షింపఁ జాలుదురా ? ఇది యెట్లున్నదనఁగా, హైందవుల దేవళములలో ముసల్మాను వ్యాపారులను ఉంచుటవంటిదే అగును.

మాళ:— నేను వీరికి బోధపరచుట కసమర్థుఁడను. తమరే యిందునుగురించి ప్రయ త్నము చేయుదురుగాక.

పండి:— మహాత్మగాంధి మొదలయిన సంస్కరణనాయకులు ధర్మశాస్త్రము తెలుఁ గరు - అనియు, అందుచేతనే వీరు శాస్త్రకారులను సైతాను లనుచున్నా రనియు మే మాలోచించుచున్నాము.

మాళ— నేను శాస్త్రముల నంగీకరించెదను. హిందూశాస్త్రములయందును, హిందూ ధర్మమునందును నాకు చాల శ్రద్ధఉన్నది.

పండి:— అంత్యజులు అస్పృశ్యులో కారో తమరే చెప్పండి.

మాళ:— తప్పక అస్పృశ్యులేను. కాని ధర్మమర్యాదను పాలించుకొనుచు, ఒకవేళ

వీరి - ఉన్నతికై పాటుపడినచో బాధయేమున్నది ?

పండి:— ఏప్రకారముగా అంత్యజస్పర్శవలన మనము దోషభాగులగుట తటస్థమగునో అదేప్రకారముగా అంత్యజులకుగూడ తమకంటె ఉచ్చజాతివారి స్పర్శవలన పాపభాగులగుటయు తటస్థించును కాదా ?

మాళ:— ధర్మ మర్యాదను పాలించుచు వారిని ఉన్నతస్థితికి తీసికొని రావలయు ననుటయే నా తాత్పర్యము.

పండి:— ధర్మముతాలూకు మర్యాదకు దెబ్బతగులనీయకుండ ఉన్నచో ప్రాణిమాత్రమునకెల్ల ఉన్నతికలిగించుటకు ప్రయత్నముచేయవలసినదే.

మాళ:— నాకు లోకప్రవాహముకూడ చూడవలసి వచ్చుచున్నది. వారిని దూరమునుండి దేవదర్శనముచేయనిచ్చునందువలన హానియేమున్నది ? ముసల్మానులను, ఆంగ్లేయులను ముట్టుకొనువారొకవేళ అంత్యజులను ముట్టుకొన్నచో దోషమేమున్నది ?

పండి:— ఒకప్పుడు విధిలేక యేదో ఒకపాపము చేయవలసివచ్చును. అప్పుడు మరియొక పాపము సంతోషపూర్వకముగానే చేయవచ్చును అనుటయేకదా! తమ తాత్పర్యము ?

మాళ:— (కొంచెము సేపాలోచించి) మీ రేమనుకున్నను అనుకొండి - అంత్యజాతి వారు మతాంతరులు కాకుండుటకై వారికి నూతులు మొదలగు జలాధారములు, దేవమందిరములు మొదలగునవి వేరుగా వ్యవస్థ చేయవలయునను టయే నామతము.

పండి:— వేఱుగా దేవమందిరములు వగైరాల వ్యవస్థచేయుటలోను, హిందూధర్మమును దృఢపఱుచు - ఉపాయములలోను మేమున్న సాయపడుటకు సిద్ధముగానే ఉన్నాము. ప్రస్తుతమునకూడ వారు తమ తమ రీతుల ననుసరించి, దేవతల నంగీకరించుచున్నారు. కాని అంత్యజాతివారిని బలవంతముగా దేవమందిరములలో ప్రవేశింపుఁడని సలహా చెప్పువారును, హిందూజాతిలో అల్లకల్లోలము కలిగించువారును అగు సంస్కర్తలు స్వయముగా దేవమందిరములలోనికిపోరు. మఱియు వారు తృప్తిగా మందిరములను నిందించుచుందురుగదా?

మాళ:— (హతాశమయినమనసుతో) నిజము నిజము. కాని నాదొక్క చిన్నమనవి. తమ తమ - అధికారముతో పాటు అందరును కలసి - మెలసి దేశహితమునకై ప్రయత్నించవలెనని కోరుచున్నాను.

పండి.— ఆసంగతి వేరు కాని తమవలె సంస్కర్తృమహాశయులు మాయధికారము నంగీకరింపరు. ఒకవేళ యే మహానుభావుఁడైనను ఇంగ్లండునుండి దొరసానమ్మగారిని తోడుకొనివచ్చినట్లయితే ఆయమను సత్కరించుటకై చాల పటాటోపముతో నావదిగకముందే సముద్రతీరమున హాజరగుచుందురు. ఇదియే దేశహితకరమైన కార్యమగునా ?

మాళ :— దీనివలన దేశమునకు హాని, మతభేదమువృద్ధియగుట తటస్థించును. ఇట్టి-అనర్థము నడ్డుటకుఁగూడ ప్రయత్నించనేవలయును.

—* పరావసువు ప్రాయశ్చిత్తమునకుఁ దలిదండ్రులు లాక్రోశించుట *—

వ॥ అనియిట్లుపలుకుటయు వజ్రపాతోపమంబగు భూసురులయాఁ బుత్రునియా వాక్యంబువిని విశ్వావసువు కన్నీళ్లువిడుచుచు గద్గదస్వరంబున ౨౦

కం॥ ఉన్నధనమెల్లనిమ్మనియున్నం దనయుండు శుద్ధుఁడగుటకు నిత్తున్.
మన్నింప కిదియెపాచిత మన్నను మీ కొక్కగర్వమైనను నీయన్. ౨౧

తే॥ శ్రాద్ధములఁ బిల్వకున్నను సరియె. పంక్తిదూరుఁజేసిన మాబాగె. యూరువిడిచి
పొమ్మనం బోయెదను సహపుత్రకముగఁ. గొడుక! యి కార్యమును మానుకొనుము నీవు"

వ॥ అని ప్రాయశ్చిత్తమునకు విఘ్నకరంబుగాఁ బల్కు జనకు వాక్యంబువిని కుమారుఁ డిట్లనియె. ౨౩

కం॥ "విడువిడు తండ్రీ! యిఁక నాయెడలంగల స్నేహబంధ. మేఁజేయుపనిన్
బడఁగొట్టకు. పాచిత మియ్యెడఁ గావించుకొన నిశ్చయించినవాఁడన్" ౨౪

వ॥ అనియిట్లువచించుటయుఁ దన్మాత ౨౫

మ॥ "అనఘుండ! పుత్ర! పవిత్రతాప్తికయి ప్రాయశ్చిత్తముం జేసెదే
జని నీతండ్రియు నేను దూఁకెదము తజ్జ్వాలాజ్వల్యమానాగ్నిలోఁ.
గనుగోఁజాలము క్రాఁగుచున్న ఘృతముం గంఠస్థముంజేసి వెం
టనె ప్రాణంబులువాయు నిన్నుఁ గొడుకా! నాతోడునా చెప్పితిన్" ౨౬

వ॥ అనినుడువుటయుఁ దండ్రి కొడుకు నుద్దేశించి మఱియు నిట్లనియె. ౨౭

కం॥ "కొడుకా! నీయమ యీనుడి కడుబాగుగనున్న దెన్నఁ గరముహితంబౌఁ.
దడయక నేనును దీనికి నొడఁబడియున్నాఁడ. నేమియున్నది యింకన్." ౨౮

వ॥ అని యీప్రకారంబునఁ దన్మాతాపితరు లాక్రోశించుచుండుటయుఁ దద్వృత్తాంతంబువిని బ్రాహ్మణులందఱుం జనుదెంచి పుత్రశోకసంతప్తుఁడై పత్నీసహితంబుగా మరణంబునకుఁ గృతనిశ్చయుఁడైయున్న విశ్వావసువును నానావిధవాక్యంబుల నోదార్చి పుత్రునకును బోధించిరి కాని ప్రాయశ్చిత్తమును నివారించుటకు శక్తులు కారైరి. తండ్రి కొడుకు లిరువురును బ్రాణత్యాగమునకు వెనుదీయమిని సర్వజ్ఞుండును సర్వసందేహవారకుండును నగు భర్తృయజ్వుఁ డుండు వాస్తుపదంబున కరిగి పరావసువు సురాపానంబు నేసి ప్రాయశ్చిత్తమును వేడుటయుఁ బరిహాసమునకుఁ దన్మిత్రు లెద్దియో చెప్పుటయు ధర్మశాస్త్రంబులుచూచి బ్రాహ్మణులు తప్తఘృతప్రాశనవిధించుటయు విశ్వావసువు సపత్నీకంబుగా నగ్నిం బ్రవేశింపనుండుటయుఁ దన్మిత్రులు దుఃఖించుచుండుటయు మున్నగు సకలసమాచారంబును నివేదించి వినయవినమితోత్తమాంగులై మఱియు నిట్లనిరి.

కం॥ "భూతభవిష్యత్ప్రకృతము లోతాపసవర! యొకింతయును నీమదికిన్
జ్ఞాతములు కాని వుండవు. ఖ్యాతంబిది. మాకుఁ దెలియు నంతయు సరిగన్. ౩౦

తే॥ ఈనగరమంతయును నేఁడు మౌనిచంద్ర! వినుము విశ్వావసుద్వారమునను సంశ
యంబునం బడియున్నది. యందుకొఱకె వచ్చినారము మేము నీవద్ద కిపుడు. ౭౧
కం॥ మతియొకప్రాయశ్చిత్తము సుస్రావిన యిమ్మహీసురుని శుద్ధికినై
కరుణను వ్రాయవ్వవె. యీవెఱఁగని దించుకయునుండవె దెన్నఁగ శ్రుతులన్” ౭౨

—* రత్నవతి స్తనంబులనుండి పాలుగాఱుట *—

అని యిట్లువక్కాణించుటయు భర్తృయజ్ఞుండు పక్కానవవ్వి ౭౩
తే॥ “ఈద్విజన్ముఁడు సంశుద్ధినైనయూపాంలె నున్న దొక్కసుఖోపాయ మన్నలార!
యున్నదయ్యును లేనిదే యెన్న నద్ది. యివ్విధంబునఁదోఁచె నాహృదయమునకు” ౭౪
వ॥ అనిపలుకుటయు బ్రాహ్మణు లిట్లనిరి. ౭౫
కం॥ “పూర్వాపరవైరుధ్యముపర్వి కనంబడెడిఁ జూడ భవదుక్తమునన్.
సర్వజ్ఞ! యుండెనెటులది? మార్వలుకకమున్నెయెటుల మతి లేకుండెన్” ౭౬
వ॥ అనియిట్లువచించుటయును సురల భర్తృయజ్ఞుండు ౭౭
కం॥ “సచ్ఛిద్రంబగుజపమును సచ్ఛిద్రంబగుతపంబు సచ్ఛిద్రముఖం
బచ్ఛిద్రంబగు బ్రాహ్మణు నిచ్ఛామాత్రంబుచేత, నేమందునికన్. ౭౮
శా॥ అచ్ఛిద్రంబని బ్రాహ్మణాస్యమున నంటా నాగరాస్యంబునన్
స్వచ్ఛంబౌనుడి నిర్గమింప నది యట్లౌఁగాని కా దన్యథా.
సచ్ఛీలంబగుబ్రహ్మశాల మనుచున్ బ్రహ్మదేవతావంశజుం
డిచ్ఛన్ ధర్మనిబంధ మారయక యున్ పేలోక్తిఁగయున్ సత్యమా. ౭౯
మత్తకోకిల॥ ఈపరావసువున్ గుటించి తదిష్టమిత్రులు ప్రాయపున్
బాప లెంతయు నవ్వలాటుకుఁ బట్టిరత్నవతీకుచం
బాపెవా తెఱనొక్క శుద్ధుఁడవౌనువం పని. రిద్దియే
యాపరాశియసన్మతం. బదె యాను నిష్కృతి శుద్ధికిన్” ౮౦
వ॥ అనివాక్రుచ్చుటయు బ్రాహ్మణులిట్లనిరి. ౮౧
ఉ॥ “రాజిదివిన్న నీర్ష్యమెయి రమ్మని పట్టి వధించు యమ్ముఁ నీ
రోజన చూచినం గర మయుక్తము. గానఁ బరావసుండు ని
ర్వ్యాజపుఁ బాచితంబునను ప్రాణములన్ వెసఁ గోలుపోవుఁగా.
రాజను మేము నిండ్ల కయుదోయని యేగడ. మేమిచేయునా.”॥ ౮౨
వ॥ అనవుడు వెండియు భర్తృయజ్ఞుండు ౮౩
సీ॥ ఆరాజచంద్రుఁ డఖిలధర్మంబుల నోసరించి ధన్యుఁడైయున్నవాఁడు
అమ్మహీవల్లభుం డఖిలశాస్త్రములందుఁ గోవిదుండై నుతిఁగొన్నవాఁడు

అజనసాయకుం డతివిస్తృతంబైన నీతిమార్గంబున నిల్చువాఁడు.
అబ్రహ్మవిదుఁడు దేవబ్రాహ్మణులయెడ భక్తివిశ్వాసము లెరఁగువాఁడు.
గాన నేనును మీరును గలసి యీనృపాలునింటికిఁబోదము బయలుదేరఁ
దయ్యసాగరులార! యీయార్యుఁడైన మధ్యగునిద్వారమున దీని మనవిసేయ. ౯౪
సీ॥ ఆదిఁ బరావసు వన్వేశ్యయింటిలో దాహంబుగొని సురం ద్రావుటయును
గుయ్యిడు చతఁడంత గురుసన్నిధికివచ్చి యర్హప్రాయశ్చిత్త మడుగుటయును
నతని మిత్రులు రత్నవతి యను బ్రాహ్మిణయుంచి యథనంబుగోత్రములుమం చాడుటయును
యుక్తమియ్యదియంచు నొగిని బరాశరస్మృతి దానిఁ గడు రూఢిసేయుటయును
నొకటితరువాత నొక్కటి యొయ్యనొయ్య మధ్యగునిద్వారమునఁబోయి మనవిసేత.
మద్దివినిమూతఁ డాగ్రహ మందెనేని సరిగ దాటికిఁ దెచ్చెడి భరము నాది" ౯౫
వ॥ అని వక్కాణించుటయుఁ బరమసంతోష భరితస్వాంతులై భర్తృయజ్ఞు
మేలుమేలని పొగడి ౯౬
సీ॥ స్వర్గచ్యుతుండైన సత్యసంధునిచేత బ్రాహ్మణార్థం బుంచఁబడియె నెవఁడు
శ్రీచమత్కారపురీజనకార్యము సిద్ధించు నెవ్వాని చేత నెపుడు
నెవఁడు గర్తాతీర్థభవుఁడయి పఠియించె వేదవేదాంగము ల్విపుల మేధ
భర్తృయజ్ఞుని యాజ్ఞ బహుయజ్ఞములుచేసి యెవఁ డాహితాగ్నియై యెనసె యశము
నట్టి హరిభద్రుపేరి మధ్యగుని మధ్యమందుఁ జేరిచికొని భర్తృయజ్ఞసహిత
ముగఁ బరావసుఁ దన్మాత ముదకఁడైన తత్పితం గొంచు నాగరు ల్తత్క్షణంబ ౯౭
వ॥ రాజద్వారంబు సొచ్చుటయు ద్వారపాలకుండు పోయి రాజునకు నివే
దించె. నయ్యానర్తదేశాధిపతి పురోహిత పురస్సరంబుగం దలవాకిటనుండు తన్నాగ
రుల కభిముఖంబుగా నడచి ప్రథమము భర్తృయజ్ఞునకును నావల హరిభద్రునకును ముద్ద
హస్తులగు నలువురకును నితర భూసురులకును నర్ఘ్య మధుపర్క విష్టర గోప్రదానంబు
లొనరించి పదపడి దద్దత్తాశీర్వాదంబులం గైకొని వారి నందఱను సభామండపమునకుఁ
గొంపోయి యథాక్రమంబుగా బంగరుగద్దియలం గూర్చుండఁబెట్టి తదనంతరంబునఁ
దాను ధరాతలంబున నుపవిష్టుండై దోసిలిఁబట్టి ౯౮
కం॥ "సహభర్తృయజ్ఞులై మద్గృహమునకుఁ నాగరాళి యేతెంచెను నేఁ
డహహా! ధన్యుండను. ననుగృహీతుఁడనునైనవాఁడఁ గృతకృత్యుండన్ ౯౯
ఉ॥ కావున నేనుజేయఁదగు కార్య మదేదొ యనుజ్ఞయిండు భూ
దేవతలార! చేసెద. నదేయము నేనియు నిచ్చెదం వెదకన్
బోవఁగరానిచోటికిని బోయెద మాటలువేయునేల మీ
కావలెనన్న సర్వవిధ కార్యములన్ నెరవేర్చఁ జెప్పుడా"॥ ౧౦౦

వ॥ అనినవిని హరిభద్రుండు సత్వరంబుగాఁ దెచ్చి యాదియం దాద్యులను బదపడి బహ్వృచులను ననంతర మధ్వర్యులను సక్రమంబుగా ఛాందోగ్యులను దత్తదర్థంబు బరీక్షించి తదనుజ్ఞవడసి ౧౦౧

ఆ॥ ప్రాణరుద్రములను బఠియింపుఁ డాద్యులు! జీవసూక్తములను జెప్పుఁడు బహ్వృచులును! ద్రోల్లిమీరు లలిఁ బృథివ్యాదిసవనము చేసియుంటవలన నిపుడు. ౧౦౨

తే॥ "చదువుఁ డధ్వర్యులార! మీ రదియెటింగి వేలు వేలుగ ఛాందోగ్యులార! మీరు చదువుఁడీ తేనెలొలుకంగ సామములను సిద్ధికొఱకయి యుందఱుం జేయుఁడిటుల."

వ॥ భర్తృయజ్ఞమతానుసారంబుగా నిట్లాద్విజోత్తములకుఁ జెప్పుటయు నవియన్నియు వారు పఠించిరి. తత్పాఠావసానంబున మధ్యగుండు ౧౦౪

సీ॥ ఎటు పరావసుచే నెఱుఁగక మద్యంబు పానంబు సేయఁగాఁ బడినయదియొ
యేమని యవ్వాని హితసమూహముచేతఁ బ్రిథమంబు వాఁడు త్రివ్వఁబడినయదియొ
యెటు స్మృతివిదులచే నిట ఘృతపానంబు సాధితంబుగఁ జెప్పఁబడినయదియొ
యెటు భర్తృయజ్ఞుచే నెల్లమహీసురు ల్పదపడి తోడితేఁబడినవారొ
యంతయును భూమిపాలున కపరఁ జెప్ప నద్దివిని యాతఁడత్యంతహర్షమునను
నంజలిఘటించి మెయివంచి యాదరమున నెంతయు నయంబుదోఁపఁ దానిట్టులనియె.

ఉ॥ "ధన్యుఁడనైతి. నాగరులు తన్మహిదేవుల మువ్వురెల్ల జగ
న్మాన్యుల రక్షసేయ రహి నాకుఁ బ్రసాదము సేసినారు. నా
కన్యయు ధన్యయౌను మృతికై కొనసుండిన బ్రాహ్మణత్రయిన్
హైన్యము నాక తా మనిచి. యంతకుమిక్కిలి యేమి కావలెన్." ౧౦౬

వ॥ అనియిట్లుపలికి యతండు తత్క్షణంబ యాకన్యను రావించి బ్రాహ్మణులకు సమర్పించి ౧౦౭

కం॥ "మీమాటవలన నిచటికి నాముద్దులబిడ్డఁ బిలిచినాఁడను గనుఁడో
త్మామరులు! భర్తృయజ్ఞుం డేమనె నదిచేయుఁగాక యిాపిప్రుడికన్" ౧౦౮

వ॥ అనిచెప్పుటయు భర్తృయజ్ఞుఁ డప్పరావసువు చేయిపట్టుకొని రత్నవతివిన నిట్లనియె. ౧౦౯

చం॥ "అధరముగ్రోలువేళ భవదంబఁగఁ జూచెదవేని యీయమన్
మధురములైనక్షీరములు మాటికి నందుస్రవించు. నీకునె
వ్విధమగువానిలేక యగు వెంటనె సిద్ధి. వికారమొందదేన్
రుధిరము నోటినిండఁబడి రూపఱెదీవు పరావసూ! వెసన్. ౧౧౦

కం॥ చనుమొనలపైని నీకరమును వైచినతోనె క్షీరములు గారెడిచో
మనమున శుద్ధినిబొందితినని యనుకొని సంతసింపుమయ్య ద్విజన్మా!" ౧౧౧

వ॥ అని యిట్లాతనింగూర్చిపలికి కన్యకంజూచి ౧౧౨

చం॥ ఇతని సుతుంగఁజూడవలె నీవు కుమారి! త్వదోష్ఠపానమీ
క్షితిసురు శుద్ధుఁజేయుఁ. బరికింపు. కుచగ్రహణంబుచేత పా
చితమగునంచుఁ దత్సఖులు చెప్పిరి నవ్వుల. కట్లుగాన స
మ్మతిపడనాను దీని. కనుమానమునొందినఁ బాలుఁ డీగ్గెడిక్." ౧౧౩

వ॥ అని నొడువుటయు నాపె వల్లెయని సవ్రీడంబుగం బరావసువుతో నిట్లనియె.

ఆ॥ "రమ్మువత్స! వచ్చి రయమ ప్రాయశ్చిత్త మాచరించుకొనుమ యాత్మశుద్ధి.
కమ్మగందలంపు మనుమానపడకన. న్నీవు కొడుకవైతి వింక నాకు." ౧౧౪

వ॥ అనియిట్లునుడువుటయు నతండును దల్లిగందలంచి తత్సన్నిధింజేరి యఖిలజను లును నవలోకింప నాపె పయోధరంబులు పట్టుకొనియెఁ-బట్టుకొనుటయే తడవుగాఁ బాలిండ్లనుండి కుందేందుహిమసన్నిభంబులగు క్షీరధారలు వెలువడియె. నంత నధరాస్వాద నమాచరించుటయు నదేవిధంబుగా నాయువ యాననంబునుండి పయస్సు బయలువెడలెఁ. బదపడి పార్థివుండును బ్రాహ్మణులును బరావసువు పరిశుద్ధుఁడయ్యెనని పలుమాఱులు కరతాళంబులు వాయించి.రతండును ననేకపర్యాయము లక్కన్యకుఁ బ్రదక్షిణనమస్కారంబులు సేసి "మాతా! నీవు పుత్రివత్సలవు. నన్ను క్షమింపు" మని ప్రార్థించె. నది యవలోకించి యానతుఁడ డాశ్చర్యపడుచుఁ,బ్రాయశ్చిత్తప్రదుఁడగు భర్త్రృయజ్ఞు బ్రశంసించి ౧౧౫

కం॥ "ఇట్టిచమత్కారపురిం బుట్టిన బ్రాహ్మణులు గేహమున కరుదేరన్.
బిట్టుభజింపంగలిగినయట్టిఁడ నాభాగ్యమెంత దరరేయరయన్." ౧౧౬

కం॥ ధన్యయగుగాని యీమత్కన్యయు సామాన్యరాలుగాదు తలంపన్.
మున్యధిసాధులవలెఁ గడుమాన్య. మహాభాగ. నిరుపమాన సతులలో. ౧౧౭

ఆ॥ ఈపరావసువును నెన్న నసామాన్యుఁ డట్లగాకయున్న నలవియగునె
యిట్టియువతియొద్ద కేగి వికారముం బొరయకుండుటకును సురలకైన." ౧౧౮

వ॥ అని పార్థివోత్తముం డావిప్రుల సాఁగనంపి కన్నియందోడ్కొని యంతిపు రంబునకుఁజనియె. నంత నాగరులందఱును ౧౨౦

చం॥ "సురయును మాంసమున్ మెసవి చొక్కుచు సోలుచు వేశ్య లిప్పురిన్
నిరతము నాగరాత్మజుల నిందితులం బొనరించు చుంతయున్
దురితము గాన నేఁటినుత దూష్యములౌనవి యుంచఁగూడ దీ
తరుణులు మందిరంబులను. దప్పిన శిక్ష విధింపఁగాఁబడున్." ౧౨౧

కం॥ ఏపడఁపుఁజెలియ యీపురిఁ గోఁపురముం జేయఁజూచుఁ గాదనకదితా
నీపగిది నుండవలయును లేపఁగఁబడుఁ బురమునుండి లేకుండినచో ॥ ౧౨౨

వ ॥ అని వ్యవస్థచేయుటయు నౌదుంబరియు మధ్యగుండును ద్రివారంబులు కర తాళంబులు వైచిరి. యీసందర్భమున రత్నవతిం బెండ్లియాడ నటకు వచ్చియున్న దశార్ణదేశాధిపతి పూర్వోక్తవృత్తాంతంబువిని విరక్తుఁడై స్వపురంబునకుఁ బయనమయ్యె. నతఁడు వెడలిపోవుటవిని యానర్తుఁ డతని వెంటఁబడి ౧౨౩

—* రత్నవతి వివాహమును మానుకొనుట *—

ఆ॥ "నాదుముద్దుబిడ్డ నర్మిలిఁబెండ్లాడఁ బిలువఁబడితివిటకుఁ బృథివిపాల!
వచ్చియున్న కార్య మిచ్చ నొనర్పకే యేలయేగదయ్య యివ్విధమున!" ౧౨౪

వ॥ అనివాక్రుచ్చుటయు దశార్ణుం డిట్లనియె ౧౨౫

ఉ॥ "నిందితురాలు నీదుసుత. నిక్కము. కన్నెతికంబు గోలుపో
యెం. దనవాతెఱంగఱచి యేఁడో పయోధరమర్దనంబుసే
యం దగునంచు నిష్టపడువాపె కెటుండును గన్యకాత్వ. మిం
కందురుపో పునర్భువని యందఱు నీదుతనూజ భూపతీ! ౧౨౬

కం॥ ఎవఁడు పునర్భూవుకడుపున భవమొందునో వాని తొంటిపదితరములవా
రవతలిపదితరములవా రవిచారితముగను బడుదు రతిదుర్గతులన్. ౧౨౭

కం॥ ఇరువదియొకటవపురుషుని వఱకు నధఃపాతమొందు. వాఁడాకల్పం
బురునరకమొందుఁ. గావున వరియింప భవత్తనూజ వసుధాధీశా!" ౧౨౮

వ॥ అనియిట్లు నిర్దాక్షిణ్యంబుగా వాక్రుచ్చి హస్త్యశ్వరథపూర్వకబహూపాయన దానంబున హృదయ మాకర్షించుచున్నను నానర్తు నవమానించి యాత్మీయనగరంబునకు వెడలిపోయె. నంత నానర్తుఁ డింటికేగి వ్యాకులపడుచు బృహద్బలుఁడన్నమాట లర్థాంగికిని నమాత్యులకును వినుచుటయు వారలు ౧౨౯

ఉ॥ "చక్కనిరాకుమారకులు స్యందనఘోటకహస్తియుక్తులై
లెక్కకు మించియుండిరిల. లేవడి యేమియులేదు. వారిలో
నొక్కనిఁ బిల్వఁబంచి భవదుత్తమకన్యనొసంగు. మీతఁడే
దిక్కటె లోకమంతటికి? తీఱనిదుఃఖముగూర్ప దేలరో" ౧౩౦

వ॥ అనినవిని యతండు కన్నియదిక్కు మొగంబై ౧౩౧

తే॥ "పుత్రి! చిత్తరువులలోని భూమిపతుల నెల్లరం జూచియుంటివి యీవుమున్నె.
వారిలోపలఁ ద్వన్మనస్సారసమును వికసితముఁజేయు మతిరొక్క విభువరింపు"

వ॥ అనవుడు రత్నవతి యిట్లనియె. ౧౩౩

కం॥ "వరియింప దశార్ణాధీశ్వరువిడిచి నఱొక్కభూమివరు నెన్నటికిన్.
ధరణీశ! యేలయనుచో నెఱిఁగించెదవినుము దానిహేతువు నీకున్. ౧౩౪

కం॥ ఒకపరిశాసింతురునృపు. లొకపరివచియింతు రెదియొ యుర్వీసురు. ల
ట్లొకపరియీఁబడుఁగన్యక. యొకపరియేయగుచునుండు నొగి నీమాఁడున్. ౧౩౫

ఆ॥ ఇదియెఱింగినన్ను నింకనొక్కనున్నని కీయకుండవలయు నీవుతండ్రి !
యీవొనర్చెదేని యది యే తిరంబగుఁ. గాదుధర్మమిద్ది కనుమెఱంగ" ౧౩౬

వ॥ అనియిట్లువక్కాణించుటయు నానర్తుండు ౧౩౭

శా॥ "నాచేనీవు దశార్ణభూమిపతికి న్దత్తాళవుందొందరన్
వాచాదత్తవయైతి కాని శుచివిప్రప్రాజ్ఞమధ్యంబునన్
నీచేయూఁతఁడు తాఁగ్రహింపఁ. డెటులన్ నీనాథుఁ డాతండిఁకా
నో చెప్పంగదవమ్మ ధర్మమును బిట్టూహించి డెందంబునన్" ౧౩౮

వ॥ నావుడు వెండియు రత్నవతి ౧౩౯

చం॥ "మనమునఁ జింతసేయఁబడు మంచిగఁ గార్యము లాదిలోన. న
ల్లన నవి వాక్కుచేత నవలన్ బహిరుక్తము లౌచునుండు. వా
నినె తగువారిఁ జేయుదురు. నేను మదాత్మను మున్నె యన్నరేం
ద్రునకు మనస్సుచే నిడితిఁ. దోడనె వాక్కున నిచ్చితీవునున్. ౧౪౦

ఉ॥ కావున నెట్లు నాకుఁ బతిగాఁడొ యతం డిఁకఁ జెప్పుమీవ. యా
భూవిభుఁదప్ప నింకనొకపూరుషు మానసమందు నేనియున్
నావిభుఁగాఁదలంప. నిది నాదగునిశ్చయ. మవ్విభుండు నన్
దావరియింపకున్నఁ జని తాపసినయ్యెద నేను నిష్ఠమై" ౧౪౧

వ॥ అనినవిని తన్మాతయగు మృగావతి కనులనిండ నీళ్ళుదెచ్చుకొని ౧౪౨

చం॥ "తనయ! తపంబుసేతునని తద్దయు సాహసమాచరింప. కీ
వనయము సౌఖ్యమొందు మృదులాంగముగల్గినయట్టిబాల వే
యనువునఁ గందమూలఫలహారమొనర్చుచు నారచీరలన్
దనువునఁదాల్చి ఘోరమగు తత్తపముంబొనరింతు కానలన్. ౧౪౩

ఉ॥ కావున ముఖ్యుఁడైన యొకక్ష్మాపతికిచ్చెద నిన్. గుమారికా
భావము నాశ్రయించి యల బ్రాహ్మణి నీపరమాప్తురాలు నీ
వేవిభుఁ బెండ్లిచేసికొని యోగదొ వాని పురోహితాత్మజున్
దా వరియింపనున్నయది తప్పక రత్నవతీ! సుఖంపడన్" ౧౪౪

వ॥ అని వాక్రుచ్చుటయు మఱియు రత్నవతియిట్లనియె. ౧౪౫

ఉ॥ "కూఁతురిమీఁద నీకుఁ గడుఁ గూరిమియుండిన నిట్టిమాటలన్
మాతరొ! చెప్ప కొప్పటికి. మత్తపముం జెడఁగొట్టెదేని త
ర్వాత విషాన్నముందినియొ వహ్నినిఁజొచ్చియొ జిహ్వఁ జీల్చియో
యీతనువుం ద్యజించెదను. నేల బలాత్కృతిసేసె దివ్విధిన్" ౧౪౬

వ॥ అనియిట్లు దృఢంబుగాఁబలికి పరమాప్తురాలగు బ్రాహ్మణిం గౌఁగలించు
కొని యంజలిఁబట్టి ౧౪౭

కం॥ "చనుమీ జనకునియింటికిఁ బనుపుచునున్నాను నేను ప్రాణసఖీ! తా
పనుఁడైన నాగరున కిచ్చునునిన్ను. వివాహమాడి సుఖపడు మింకన్. ౧౪౯

తే॥ ఎన్నఁడైనను నీతోడ నేను బరుసమాడియుండిన క్షమియింపుమమ్మ దాని.
నీవునుడివినపరుసం బెదేని యున్న నేను క్షమియించుచున్నాను నిశ్చయముగ"

వ॥ అనవుడు బ్రాహ్మణియిట్లనియె. ౧౫౦

తే॥ "ఎనిమిదేండ్లది గౌరినా నెన్నఁబడెడి. నగును రోహిణి తొమ్మిదియబ్దములది
దశశరత్ప్రాయ కన్య. యంతకునుమించినది రజస్వల. యిటు లార్య లాడుచుంద్రు.

శా॥ కౌమార్యంబుగతించె నీదు చిరసాంగత్యంబున న్నాకు. స
ద్భామాధర్మయుతంబు షోడశశరత్ప్రాయంబు వచ్చెన్. స్మృతి
ప్రామాణ్యంబునెఱింగియున్నయెడ మత్పాణిగ్రహం బుర్వి నే
ధీమంతుండునుజేయనొల్లఁ. డటుపై దిక్కేమి రత్నావతీ! ౧౫౨

పృథ్వి॥ రజస్వలవివాహమై రమణ దానిగర్భంబునన్
బ్రజంగన స్వపూర్వతో పదుగు రొందుదు ర్దుర్గతిన్.
రజస్వలకుఁ బెండిలిన్ రహినొనర్చు నాతండ్రియున్
నిజాన్వయజవింశతిన్ నిరయమందునం ద్రోసెడిన్. ౧౫౩

కం॥ కావున నేనును నీతోఁ గావించెద నుగ్రతపముఁ గల్యాణిరో! యిం
కేవిధమగుపనియును లే దావృద్ధులతోడ నమ్మయయ్యలతోడన్" ౧౫౪

వ॥ అని నిశ్చయించి యాకన్యలిరువురును ౧౫౫

సీ॥ ముంగిస ల్పాములు మోము మోమునఁజేర్చి ముద్దాడు నెద్దానిముంగిసులను
నెలుకలు పిల్లులుం జెలిమిమై నెచ్చోట నాటలాడుచునుండు నన్యహంబుఁ
బులులును జింకలుం బూర్వవైరమువీడి క్రీడించు నెచ్చటం గూడిమిగులఁ
గాకము ల్ఘూకము ల్గలసి యన్యోన్యంబు విహరించు నెచ్చోటి వృక్షవాటి
భర్తృయజ్ఞు తపఃప్రభావమున నిట్లు సత్వములకుఁ బరస్పరస్పర్ధలేని
యట్టివాస్తుపదంబున కఖిలతీర్థసహితమున కేగి యట సుఖాసనముపైని. ౧౫౬

వ॥ కూరుచుండియున్న భర్తృయజ్ఞు సమీపించి కృతాంజలిపుటలై యందు
బ్రాహ్మణి సవినయంబుగా నిట్లనియె. ౧౫౭

ఆ॥ "ఏను సఖియగునైన యీరాజకన్యతోఁ దపముఁజేయఁబొంటెఁ ద్వత్పదబ్జ
సవిధమునకు భక్తిఁ జనుదెంచియుంటిని. తద్విధిన్ వచింపు తాపసేంద్ర!" ౧౫౮

వ॥ అని యిట్లడుగుటయు భర్తృయజ్ఞుండు. ౧౫౯

కం॥ చాన! తపశ్చర్యావిధి నేను వచించెదను వినుము నిశ్రేయస మ
ద్దాన నొనఁగూడదు. స్వర్గమయినం జెప్పనదియేమి. హ స్తగతంబే. ౧౬౦

౭ నారాయణరావుగారు, దాతొరుపల్లి

౮ వేలూరి రామన్నగుప్తగారు, సదాశివునిపేట

౯ రాయచూరి బండేరావుగారు, అయినాపురం.

౧౦ రాచూరి సుబ్బయ్యగారు - శ్రీ శ్రీ విరూపాక్షసంస్థాన ప్రధానమంత్రి

౧౧ ఘంటంభట్లగారి వెంకటభుజంగముగారు - ముసలాపురం

౧౨ దండు గుండేరావుగారు, కరణము - ముసలాపురం

౧౩ తిగుళ్ళ కృష్ణారెడ్డిగారు, పటేలు - ముసలాపురం

౧౪ కొమ్మాను హనుమయ్యగారు, నర్సారావుపేట

౧౫ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల

౧౬ భాస్కరరాయుని వెంకటరామయ్యగారు, వంగపల్లి

౧౭ నరసింహాస్వామివారు, యాదగిరి

౧౮ బీరకాయల హనుమంతరావుగారు, రాయగిరి

౧౯ జాలూరి వెంకటరత్నముగారు, వకీలు, గుంటూరు

౨౦ మెదక్ కిషన్ రావు దేశముఖుగారు, నల్లపల్లి

౨౧ జానపాటి సుబ్రహ్మణ్యంగారు, ప్లీడరుగుమాస్తా, గురిజాల.

౨౨ వెలిదెండ్ల సత్యనారాయణగారు - కరణం, చింతిరాల.

౨౩ కవులూరి నరసింహారావుగారు, తాలూకాగుమాస్తా, వినుకొండ.

౨౪ గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబిన స్పెక్టరు, ప్రత్తిపాడు

౨౫ రాచకొండ వెంకటరామయ్యగారు,యెనమదల

౨౬ కప్పగంతు సుబ్బారావుగారు - పోలీసుసబిన స్పెక్టరు - పిడుగురాళ్ళ

౨౭ మండ చినవెంకయ్యగారు, దండమూడి.

౨౮ శ్యామాపంతుల గోపాలరావుగారు - హైదరాబాద్.

౨౯ కన్నయ్యగారి సంగయ్యగారు-ముసలాపురం

౩౦ చక్కిలం పాపయ్యగారు-ముసలాపురం

౩౧ తాళ్ళవెలిమె లింగన్న మొకద్దంగారు-కడెపెద్దాపురం

౩౨ కిషన్ రావు దేశపాండ్యాగారు తాళ్ళపల్లి

౩౩ సుబ్బారెడ్డి దేశముఖుగారు, క్షీరసాగరం.

౩౪ చివుకుల శ్రీరామశర్మగారు- నాగులుప్పలపాడు

౩౫ గజవాడ వెంకటాచార్యులుగారు, అల్లాదుర్గము

౩౬ కాకిరాల రామచంద్రయ్యగారు, మముదాపురము

౩౭ లక్ష్మీనారాయణ గౌడు సెట్టిగారు, అందోలు

౩౮ ఇటికాల రాజేశ్వరరావుగారు - వకీలు కంభం మెట్టు

౩౯ వెలమకన్ని శోభనాద్రిరావుగారు - శోభనాద్రిగూడెం.

౪౦ కారమరాజు వెంకటలక్ష్మీనరసింహారావు దేశముఖుగారు - తమ్మవరం.

౪౧ తిరుమలనల్లాన్ చక్రవర్తి వరదాచార్యుల అయ్యవార్లంగారు - కాతాపురం.

అభినవసరస్వతి

సంపాదకుఁడు - నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు

జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును ప్రకటింపఁబడును. చందా సం॥ 1 కి రు 3-0-0

ఈ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

1	కరిణీశోద్ధారిణి [పూర వీరభద్రకవి]	...	0	4	0
2	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	0
3	కంసవధ నాటకము	...	0	8	0
4	చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)		0	4	0
5	విరూపాక్షపీఠగురుపరంపర	...	0	2	0
6	నీతిగీతులు (సుమతిశతకమునకు సంస్కృతము)	...	0	2	0
7	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	2	0
8	విగ్రహారాధన ఖండనఖండనము	...	0	4	0
9	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము (పత్రికాధిపతి)	...	0	4	0
10	సంగదోషము	...	0	3	0
11	అస్పృశ్యతానివారణ ఖండనము(మల్లాది రామకృష్ణచయనులుగారు)		0	8	0
12	వత్సలనీతిశతకము	...	0	1	0
13	శివానందలహరి (తింగడ రామకృష్ణకవి)	...	0	4	0
14	నర్సారావుపేట శతావధానము (తిరుపతివెంకటీయము)		0	3	0
15	పశ్యంపశ్యం	...	0	2	0
16	పశ్యశబ్దవిచారము	...	0	2	0
17	పురశ్చరణము	...	0	3	0
18	శంతనురాజచరిత్ర	...	0	14	0
19	వర్ణవ్యవస్థ	...	0	4	0
20	స్వర్ణకారవ్యవహారము	...	1	8	0
21	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము	...	0	10	0
22	అభినవశాకుంతల నాటకము	...	0	8	0
23	సూతసంహిత-ఆంధ్రము	...	2	0	0
24	స్కాందమహాపురాణాంతర్గతనాగరఖండము (౧ సంపుటము)		1	0	0
25	డిటో నాగరఖండము (౨ సంపుటము)		1	8	0
26	భాగవతీయప్రబోధము (పిడుపాటి చిదంబరశాస్త్రి)		0	4	0
27	ధర్మనిర్ణయము.		0	4	0
28	భారతకథాతత్త్వనిర్ణయము(మల్లాదిరామకృష్ణవిద్వచ్ఛయనులుగారు)		0	4	0

అభినవసరస్వతీకార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,

గుంటూరు జిల్లా.